తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
21-07-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 163
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



## ఎల్‌నినో సవాళ్లకు రెడీ!

- ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం
- దశాబ్దాల నాటి సబ్‌స్టేషన్ల ఆధునీకరణ..
- విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఏఐ, రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీ
- పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు
- వ్యవసాయ రంగం కోసం ప్రత్యేక కార్యాచరణ..
- ఫీడర్-డీటీఆర్ డిజిటల్ మ్యాపింగ్‌తో వేగవంతమైన ఫిర్యాదుల పరిష్కారం
- విద్యుత్ భద్రత, సరఫరా సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- 'సిరి న్యూస్' ప్రత్యేక ఇంటర్వ్యూలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్

3

## వాస్తవాలతోనే చర్చలు జరగాలి: ప్రధాని మోడీ



- వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని సందేశం
- దేశ ప్రయోజనాలే చర్చలకు కేంద్రబిందువుగా ఉండాలని సూచన
- అభివృద్ధి, సాంకేతిక పురోగతిని ప్రస్తావించిన ప్రధాని
- కీలక బిల్లులపై చర్చలకు ప్రభుత్వం సిద్ధం

2

# ఖద్దర్ ముసుగులో ఖతర్నాక్ దోపిడీ!



## సర్కారు సొమ్ముతో మిల్లర్ల సొంత వ్యాపారాలు



- రాష్ట్ర వ్యాప్తంగా రూ.4,235 కోట్ల బకాయిలు
- పదేళ్ల కాలంలో 2,388 రైస్ మిల్లుల్లో అక్రమాలు
- రాష్ట్రవ్యాప్తంగా 348 మిల్లర్లపై క్రిమినల్ కేసులు
- 11 మంది ప్రధాన నిందులపై పీడీ యాక్ట్ నమోదు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో రూ.350 కోట్ల అక్రమాలు
- మిల్లర్ల మాయాజాలం -2

(తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

తెలంగాణలో సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయిలు ఎగ్గొట్టిన, ధాన్యం దారిమళ్లించిన డిఫాల్టర్ రైస్ మిల్లర్లపై రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ అత్యంత కఠినమైన చట్టపరమైన రికవరీ చర్యలు చేపట్టింది. 201415 నుండి గత పదేళ్ల కాలంలో సుమారు 2,388 రైస్ మిల్లుల్లో దాదాపు రూ.4,235 కోట్ల బకాయిలు పేరుకుపోయినట్లు ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న బహుముఖ రికవరీ వ్యూహం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో వేచిచూడాలి. ధాన్యాన్ని పక్కదారి పట్టించి ప్రభుత్వ సొమ్ము ఎగ్గొట్టిన 109 మంది డిఫాల్టర్ మిల్లర్లు, వారి డైరెక్టర్ల స్థిర, చర ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయడం ప్రారంభించింది. నిధులు దారిమళ్లించిన మిల్లర్లు తమ ఆస్తులను ఇతరుల పేరిట మార్చకుండా లేదా విక్రయించకుండా రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా కట్టడి చేశారు. సదరు డిఫాల్టర్ మిల్లుల వ్యాపార, వ్యక్తిగత బ్యాంకు

మిగతా 3వ పేజీలో..

## కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం: కేటీఆర్



- సాగునీటి నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- గోదావరి నీటిని ఎత్తిపోసే చర్యల్లో నిర్లక్ష్యమని ఆరోపణ
- వెంటనే పంపులు ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్
- రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం

2

## తెలంగాణ యువ పారిశ్రామికవేత్త విజయాలు గర్వకారణం

- జోధ్యా వ్యవస్థాపకుడు రోహిత్‌తో భేటీ
- అంతర్జాతీయ స్థాయిలో సంస్థ పురోగతిపై అభినందనలు
- టీ-హబ్ ద్వారా ప్రపంచ స్థాయి సంస్థగా ఎదిగిందని వ్యాఖ్య

2




## హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

- నగరంలోని పేద కుటుంబాలకు తొలి విడతలో లక్ష ఇళ్ల మంజూరు
- ప్రతి నియోజకవర్గానికి తొలి దశలో 500 ఇళ్ల కేటాయింపు
- మహిళల పేరిటే ఇంటి పట్టాలు జారీ
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపడతామని మంత్రుల వెల్లడి

3



## ఉద్యోగుల కుటుంబాలకు అండగా 'చేయూత': పొన్నం ప్రభాకర్

- డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ.90.85 లక్షల చెక్కు
- ఉద్యోగుల పరస్పర సహకారానికి చేయూత కార్యక్రమం నిదర్శనం
- సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

2



## త్రిపుర డీజీపీ అనుమానాస్పద మృతి!

3

## ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో కొత్త మలుపు

- ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం
- రిలేషన్‌షిప్‌లో ఉన్నామని లేఖలో పేర్కొన్న ట్రైనీ ఐపీఎస్
- మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో ఇప్పటికే కేసు నమోదు

2




## పరిపాలనను కమ్మేసిన ఎస్ఐఆర్.!.

- ఎస్ఐఆర్‌తో జిల్లా ఫుల్ బిజీ..
- ఎస్ఐఆర్‌తో పరిపాలన స్తంభించిందా.?
- అభివృద్ధికి తాత్కాలిక బ్రేక్?..
- ఇంటింటికీ రాజకీయాలు..
- నేతల ఫోకస్ ఓటర్లపైనే..
- ఎస్ఐఆర్‌లో బిజీ..సాకుతో అధికారులు..

3




## నీట్ నిరసనలపై పోలీసు చర్య ఖండనీయం: రేవంత్ రెడ్డి



- ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్‌ను తీవ్రంగా ఖండించిన సీఎం
- నీట్ వ్యవహారంపై కేంద్రం జవాబుదారీతనం వహించాలని డిమాండ్
- 'ఛలో పార్లమెంట్' కార్యక్రమంలో ఉద్రిక్తత

2



## ఎక్కడ ఉన్నా మన మూలాలను మరువొద్దు

- టీటీఏ మెగా కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

2




## పోలీసు కుటుంబాల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం

- సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష
- విద్య, వైద్యం, రుణ సదుపాయాల విస్తరణకు ఆదేశాలు
- ఆరోగ్య భద్రత పథకం ద్వారా వేలాది మందికి వైద్య సేవలు
- సంక్షేమ నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యం

2

# కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం: కేటీఆర్

**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులు, సాగునీటి నిర్వహణ అంశాలపై ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పంప్ హౌస్‌లను ప్రభుత్వం సక్రమంగా వినియోగించడం లేదని ఆరోపించారు. కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం పంపులను ప్రారంభించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎత్తిపోసే చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తోందని అన్నారు.

రైతులు పంటలు పండిస్తే ప్రభుత్వంపై సంక్షేమ పథకాల భారం పెరుగుతుందనే ఉద్దేశంతోనే సాగునీటి సరఫరాను నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే పంపులను ప్రారంభించి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని కేటీఆర్ విమర్శించారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపించారు. సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సూచించారు.

రాష్ట్రంలో నీటి లభ్యతపై ప్రభుత్వం చెబుతున్న విషయాలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. దిగువ ప్రాంతాలకు నీటి సరఫరా కొనసాగుతున్నప్పుడు తెలంగాణలో నీటి కొరత ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గిపోతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదని కేటీఆర్ ఆరోపించారు. కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.




# ఉద్యోగుల కుటుంబాలకు అండగా 'చేయూత ': పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా అండగా నిలవడమే చేయూత కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని* రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల పరస్పర సహకారంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబ సభ్యులకు చేయూత కార్యక్రమం కింద రూ.90,85,500 విలువైన చెక్కును మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆర్టీసీ కుటుంబంలో భాగమైన ప్రతి ఉద్యోగి సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మృత ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో చేయూత కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

దివంగత కోలా శంకర్ అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఉద్యోగుల కుటుంబాలకు ధైర్యాన్ని, భరోసాను అందిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి. సజ్జనార్, కార్యనిర్వాహక సంచాలకులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దివంగత ఉద్యోగి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను మరింత బలోపేతం చేస్తామని, అవసరమైన సమయంలో ప్రతి ఉద్యోగి కుటుంబానికి చేయూత కార్యక్రమం ద్వారా అండగా నిలుస్తామని అధికారులు తెలిపారు.

# నీట్ నిరసనలపై పోలీసు చర్య ఖండనీయం: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

నీట్ యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటు చేసుకున్న అవకతవకలను నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

**కేంద్రంపై విమర్శలు**

సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ఉపయోగిస్తోందని ఆరోపించారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ ప్రశ్నలకు, నిజాలకు బీజేపీ భయపడుతోందనే విషయాన్ని బయటపెడుతోందని వ్యాఖ్యానించారు. నీట్ కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలని డిమాండ్ చేశారు.

**'ఛలో పార్లమెంట్'లో ఉద్రిక్తత**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'ఛలో పార్లమెంట్ ' కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు.

**పోలీసుల చర్య**

ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడినట్లు సమాచారం. ఈ సంఘటనపై రాజకీయ నాయకులు, వివిధ విద్యార్థి సంఘాలు స్పందిస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి.

# తెలంగాణ యువ పారిశ్రామికవేత్త విజయాలు గర్వకారణం: కేటీఆర్

- జోధ్యా వ్యవస్థాపకుడు రోహిత్‌తో భేటీ
- అంతర్జాతీయ స్థాయిలో సంస్థ పురోగతిపై అభినందనలు
- టీ-హబ్ ద్వారా ప్రపంచ స్థాయి సంస్థగా ఎదిగిందని వ్యాఖ్య
- యువ ఆవిష్కర్తలకు తెలంగాణ అనుకూల వేదికగా మారిందని వెల్లడి



**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

తెలంగాణలో రూపుదిద్దుకున్న యువ పారిశ్రామిక సంస్థలు ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించడం రాష్ట్రానికి గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థులతో కలిసి జోధ్యా సంస్థను స్థాపించిన యువ పారిశ్రామికవేత్త రోహిత్‌తో సోమవారం భేటీ అయిన ఆయన, సంస్థ సాధిస్తున్న ప్రగతిని అభినందించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, వాణిజ్య భవనాలు, పరిశ్రమల్లో విద్యుత్ వినియోగాన్ని 10 నుంచి 30 శాతం వరకు తగ్గించే మేధో ఆధారిత శక్తి నిర్వహణ పరిష్కారాలను జోధ్యా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఈ సాంకేతికతతో విద్యుత్ వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు కాలుష్య ఉద్గారాలను కూడా తగ్గించే అవకాశం ఉందన్నారు.

భారత్‌లో అభివృద్ధి చేసిన సాంకేతికతను అమెరికా, ఆగ్నేయాసియా దేశాల మార్కెట్లకు తీసుకెళ్లి జోధ్యా గుర్తింపు పొందడం తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచిందని కేటీఆర్ పేర్కొన్నారు. దేశీయ ఆవిష్కరణలు ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుండటం సంతోషకర పరిణామమని అన్నారు.

టీహబ్‌లోనే ఈ లోతైన సాంకేతిక పరిజ్ఞాన సంస్థ రూపుదిద్దుకోవడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం కల్పించిన ఆవిష్కరణల వాతావరణం యువ పారిశ్రామికవేత్తలకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తోందని చెప్పారు.

2023లో నిర్వహించిన హైసియా వార్షిక పురస్కారాల కార్యక్రమంలో జోధ్యా సంస్థకు అవార్డు అందించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. అప్పటి నుంచి సంస్థ సాధించిన ప్రగతి ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా జోధ్యా మరిన్ని విజయాలు సాధించి, రోహిత్‌తో పాటు సంస్థ బృందం అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

# వాస్తవాలతోనే చర్చలు జరగాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూలై 20, సిరిన్యూస్:**



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు, రాజకీయ పార్టీలకు కీలక సందేశం ఇచ్చారు. ఈ సమావేశాలు దేశానికి అత్యంత ఫలవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, పార్లమెంట్‌లో చర్చలు తర్కం, వాస్తవాల ఆధారంగా జరగాలని సూచించారు. వాదనలు, వాస్తవాలు ఉన్నచోట అనవసర రాద్ధాంతానికి తావులేదని, వాస్తవాలు బలంగా ఉంటే గొంతు పెంచాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు.

**దేశాభివృద్ధిపై ప్రధాని ప్రస్తావన**

పార్లమెంట్ సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రధాని, రుతుపవనాలు రైతులకు ఎంత ముఖ్యమో వర్షాకాల సమావేశాలు కూడా దేశానికి అంతే ప్రయోజనకరంగా ఉండాలని ఆకాంక్షించారు. గత నెలలో అంతరిక్షం, సాంకేతికత, పరిశ్రమల రంగాల్లో భారత్ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ, భారత యువత సామర్థ్యం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఒక భారతీయ యువత నేతృత్వంలోని స్టార్టప్ అంతరిక్ష రంగంలో కీలక విజయాన్ని నమోదు చేయడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

**అభివృద్ధి ప్రాజెక్టులపై వివరాలు**

రాజస్థాన్‌లో భారీ చమురు శుద్ధి కర్మాగారాన్ని దేశానికి అంకితం చేసినట్లు ప్రధాని గుర్తు చేశారు. అలాగే దేశంలోని మూడో సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం, గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచే రైలు సేవల ఆరంభం వంటి ప్రాజెక్టులు భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ రైలు సాంకేతికతను అమలు చేస్తున్న కొద్ది దేశాల్లో భారత్ కూడా చేరడం గర్వకారణమని అన్నారు.

**పార్లమెంట్‌లో కీలక బిల్లులు**

ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఆదాయపు పన్ను సవరణ బిల్లు 2026, సుప్రీం కోర్టు సవరణ బిల్లు 2026, జాతీయ గౌరవానికి అవమానాల నివారణ సవరణ బిల్లు 2026, జననమరణాల నమోదు సవరణ బిల్లు 2026, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సవరణ బిల్లు 2026, విదేశీ విరాళాల సవరణ బిల్లు 2026, డెవలప్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ బిల్లు 2025 వంటి ప్రతిపాదనలను సభ ముందుకు తీసుకురానుంది. పరిపాలనా సంస్కరణలు, న్యాయవ్యవస్థ బలోపేతం, విద్యారంగ అభివృద్ధి, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ బిల్లులు దృష్టి సారించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

**19 సమావేశాల్లో కీలక చర్చలు**

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు 25 రోజులపాటు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ వ్యవధిలో మొత్తం 19 సమావేశాలు నిర్వహించనున్నారు. జాతీయ ప్రాధాన్యం కలిగిన అంశాలపై చర్చలు, కీలక నిర్ణయాలు ఈ సమావేశాల్లో జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సమస్యలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా చర్చించి ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షించారు.

# ఎక్కడ ఉన్నా మన మూలాలను మరువొద్దు

**హైదరాబాద్, జూలై 20 , సిరిన్యూస్:**

ప్రపంచంలో తెలంగాణ వారు ఎక్కడ ఉన్నా తమ ప్రాంత మూలాలను, తెలుగు భాషను, సంస్కృతిని గర్వంగా నిలబెట్టుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. అమెరికాలో నిర్వహించిన తెలుగు అమెరికా తెలంగాణ అసోసియేషన్ (టీటీఏ) మెగా కన్వెన్షన్‌లో ఆమె ప్రవాస తెలంగాణవారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక మ□లాలను మరువకుండా ప్రపంచ స్థాయి విజయాలను అందుకోవడమే నిజమైన ప్రగతి అని పేర్కొన్నారు.

అమెరికాలోని తెలంగాణ కుటుంబాలు ఐక్యంగా ఉండి భావితరాలకు తెలంగాణ చరిత్ర, సంప్రదాయాలను పరిచయం చేయాలని మంత్రి సూచించారు. ప్రవాస భారతీయులు అక్కడ నేర్చుకున్న సాంకేతికత, నిర్వహణ, పని సంస్కృతి, ఆవిష్కరణలను తెలంగాణ అభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. ఒక విద్యార్థికి మార్గదర్శకత్వం, ఒక ప్రభుత్వ పాఠశాలకు చేయూత, ఒక మహిళా సంఘానికి మార్కెట్ అవకాశాలు, ఒక రైతుకు కొత్త సాంకేతికతను పరిచయం చేయడం వంటి సామాజిక బాధ్యతలను స్వీకరించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతూ మహిళలకు ఉపాధి, వ్యాపార అవకాశాలను విస్తృతంగా కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళల అభివృద్ధికి ప్రవాస తెలంగాణవారు కూడా భాగస్వాములు కావాలని, వారి సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆస్తుల సృష్టికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండూ అభివృద్ధి పథంలో కలిసి ముందుకు సాగాలని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు కీర్తిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆదివాసి సంప్రదాయం ప్రకారం వనదేవతలైన సమ్మక్కసారలమ్మ తల్లుల గద్దెల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో కొత్త మలుపు

**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**




జాతీయ పోలీసు అకాడమీలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిపై నమోదైన లైంగిక వేధింపుల కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనంతరం ఆయన రాశారని చెబుతున్న లేఖ వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది. తమ మధ్య ఉన్నది ఏకపక్ష వేధింపులు కాదని, ఏడాదిగా పరస్పర అంగీకారంతో రిలేషన్‌షిప్‌లో ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

***శానిటైజర్ తాగి ఆత్మహత్యాయత్నం***

హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీలో శిక్షణ పొందుతున్న ఉదయ్ కృష్ణారెడ్డి సోమవారం ఉదయం ఎర్రగడ్డలోని బంధువుల ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు. శానిటైజర్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.

***మహిళా అధికారిణి ఆరోపణలు***

కర్ణాటకకు చెందిన సహ ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జూన్ 23 నుంచి జూలై 10 మధ్య తనను లైంగికంగా వేధించారని, అసభ్యకర సందేశాలు పంపారని, భౌతికంగా దాడి చేసి బెదిరించారని ఆమె ఆరోపించారు. తమ వ్యక్తిగత వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేశారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

***లేఖలో ఉదయ్ వివరణ***

సోమవారం వెలుగులోకి వచ్చిన లేఖలో ఆరోపణలు నిరాధారమని ఉదయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. తమ మధ్య ఏడాదిగా సంబంధం కొనసాగిందని, మహిళకు వివాహమైన తర్వాత కూడా అది కొనసాగిందని ఆయన వివరించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని, ఈ విషయాన్ని ఆమె భర్తకు కూడా తెలియజేశానని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.

***దర్యాప్తు కొనసాగుతోంది***

ఈ కేసులో మహిళా ట్రైనీ ఐపీఎస్ చేసిన ఆరోపణలు, ఉదయ్ కృష్ణారెడ్డి లేఖలో చేసిన వాదనలు రెండింటినీ పోలీసులు పరిశీలిస్తున్నారు. జాతీయ పోలీసు అకాడమీ కూడా అంతర్గత విచారణ చేపట్టినట్లు సమాచారం. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరిస్తూ పోలీసులు సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పోలీసు కుటుంబాల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం: డీజీపీ సి.వి. ఆనంద్

**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే తెలంగాణ పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ, ఆరోగ్య భద్రత విభాగాల సమీక్ష సమావేశంలో సంక్షేమ పథకాల అమలు, పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం**

పోలీసు సిబ్బంది జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు విద్య, వైద్యం, వివాహ సహాయం, బీమా, రుణ సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని డీజీపీ సూచించారు. పోలీసు పిల్లలకు ప్రతిభా ఉపకార వేతనాలతో పాటు జేఈఈ, నీట్, జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. వివాహ, వైద్య, విద్యా రుణాలతో పాటు అదనపు బీమా రక్షణ, గ్రాంట్ల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.

**ఆరోగ్య భద్రత పథకానికి విశేష స్పందన**

ఆరోగ్య భద్రత పథకం ద్వారా వేలాది మంది పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు పొందుతున్నట్లు డీజీపీ వెల్లడించారు. 2025లో 33,126 మందికి ఈ పథకం ద్వారా చికిత్స అందించగా, ఇందుకోసం రూ.181.74 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2026 జూన్ నాటికి మరో 12,392 మందికి వైద్య సేవలు అందించి రూ.73.61 కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు హోదా ఆధారంగా రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు.

**సంక్షేమ నిధుల వినియోగంలో పారదర్శకత**

సంక్షేమ పథకాల దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డీజీపీ హెచ్చరించారు. పోలీసు క్యాంటీన్లు, వాణిజ్య సముదాయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీసు పిల్లల విద్య, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్, సివిల్స్, గ్రూప్స్ శిక్షణ, ఉపకార వేతనాలు, వివాహ సహాయం వంటి సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని అధికారులకు సూచించారు.

**సాంకేతికతతో సేవల విస్తరణ**

సంక్షేమ, ఆరోగ్య భద్రత పథకాల అమలులో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని డీజీపీ ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగం, సేవల అమలును పూర్తిగా డిజిటల్ విధానంలో నమోదు చేసి పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని సూచించారు. అలాగే ఓపెన్ ప్లాట్, గృహ, వ్యక్తిగత, కుమార్తె వివాహం, దేశీయ, విదేశీ ఉన్నత విద్య కోసం తక్కువ వడ్డీతో రుణ సదుపాయాలను మరింత సమర్థంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులకు తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి పోలీసు కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని డీజీపీ సి.వి. ఆనంద్ సూచించారు.

# ఖద్దర్ ముసుగులో ఖతర్నాక్ దోపిడీ!



**మొదటిపేజీ తరువాయి**

ఖాతాలను నిలిపివేశారు. అంతేగాకుండా ధాన్యం అక్రమ రవాణా, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సుమారు 348 మందికి పైగా రైస్ మిల్లర్లపై పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అత్యంత తీవ్రమైన అవకతవకలకు పాల్పడిన 11 మంది ప్రధాన నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపారు. ఇలా వుండగా రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్ల సంఘాల్లోని కీలక నేతలు ప్రధాన రాజకీయ పార్టీలలో కీలక పదవుల్లో ఉన్నారు. కొందరు నేరుగా ప్రజాప్రతినిధుల ప్రధాన అనుచరులుగా చలామణీ అవుతున్నారు. ఈ రాజకీయ పరపతి వల్లే సివిల్ సప్లైస్ టెక్నికల్ అసిస్టెంట్లు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు మిల్లుల వైపు వెళ్లడానికి భయపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

**అరెస్టులు...ఆర్ఆర్ యాక్ట్ అమలు..**

పెద్దపల్లి, నల్గొండ వంటి పలు జిల్లాల్లో నిబంధనలు ఉల్లంఘించిన మిల్లు యజమానులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. సీఎంఆర్ డెలివరీ గడువు ముగిసినా బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి సాధారణ విలువ కంటే 125 శాతం పెనాల్టీ (25 శాతం అదనపు జరిమానా) తో రికవరీ చేస్తున్నారు. ఈ బకాయి మొత్తాలపై అసలుతో పాటు 12 శాతం వార్షిక వడ్డీని కలిపి లెక్కిస్తూ మిల్లర్ల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయాపన చేయకుండా నేరుగా భూకబ్జా లేదా బకాయిల రికవరీ చట్టం కింద చర్యలు తీసుకునేందుకు వీలుగా 128 మంది మిల్లర్లపై ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగించారు. దీని ద్వారా ప్రభుత్వమే నేరుగా వారి మిల్లులను సీజ్ చేసి వేలం వేసే అధికారం లభిస్తుంది. నిబంధనలు ఉల్లంఘించిన, డిఫాల్టర్లుగా మారిన మిల్లులను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చారు. వీరికి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి ఎలాంటి ధాన్యం కేటాయింపులు (ప్యాడీ అలోకేషన్) జరగకుండా నిషేధం విధించారు. మిల్లర్లు ఈ దర్యాప్తును, కేసులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ.. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన ఉన్నత న్యాయస్థానం కేసులను కొట్టివేయడానికి నిరాకరించింది. మిగిలి ఉన్న సుమారు 11.29 లక్షల టన్నుల ధాన్యాన్ని స్వాధీనం చేసుకుని, దానిని మళ్లీ ఓపెన్ ఆక్షన్ (బహిరంగ వేలం) వేయడానికి పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**ఉమ్మడి మెదక్‌లో 'మిల్లింగ్' మాయాజాలం..**

తెలంగాణవ్యాప్తంగా సాగుతున్న మిల్లర్ల దోపిడీకి ఉమ్మడి మెదక్ జిల్లా ఒక ప్రధాన కేంద్రంగా మారింది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల పరిధిలో వందలాది రైస్ మిల్లులు ఉండగా.. అందులో అత్యధిక శాతం మిల్లుల్లో భౌతికంగా ధాన్యం నిల్వలు మాయమయ్యాయి. ప్రభుత్వం ఇచ్చిన కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని (వడ్లను) మిల్లర్లు ముందే బహిరంగ మార్కెట్లో విక్రయించుకొని సొమ్ము చేసుకున్నారు. ఇప్పుడు గడువు ముగిసినా సీఎంఆర్ (బియ్యం) తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, అధికారుల కళ్లు గప్పుతున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో.. ఇక్కడి మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం అమ్మగా వచ్చిన సొమ్మును, వేలం బకాయిలను (రూ. 44.41 కోట్లు) పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి మళ్లించారని ప్రభుత్వ విచారణలో తేలింది. నిబంధనల ప్రకారం వేలం సొమ్మును తక్షణమే ఖజానాకు కట్టాల్సి ఉన్నా, స్థానిక అధికారుల అండదండలతో నాలుగేళ్లుగా తొక్కిపెట్టారు. నోటీసులు ఇచ్చినా స్పందించకుండా, ఆ డబ్బుతో ప్లాట్లు, ల్యాండ్ పూలింగ్ బిజినెస్ చేస్తూ వందల కోట్లు ఆర్జించారు.

**రేషన్ బియ్యం రీ-సైక్లింగ్‌కు అడ్డాగా...**

మెదక్ జిల్లా పరిధిలోని తూప్రాన్, హవేలి ఘన్‌పూర్, రామాయంపేట బెల్టులలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందా యథేచ్ఛగా సాగుతోంది. పేదలకు అందే రేషన్ బియ్యాన్ని క్వింటాలుకు రూ.10 నుండి రూ.12 చొప్పున దళారుల ద్వారా కొనుగోలు చేసి, వాటిని పాలిష్ పట్టి మళ్లీ కొత్త సంచుల్లో నింపి.. తాము మిల్లింగ్ చేసిన సీఎంఆర్ బియ్యంగా ప్రభుత్వానికే అప్పగిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చిన అసలు ధాన్యం మిల్లుల్లోనే నల్లబజారుకు తరలిపోతోంది. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ పరిధిలోని కొన్ని మిల్లుల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. రికార్డుల ప్రకారం మిల్లుల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉండాలి. కానీ క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే మిల్లులు ఖాళీగా దర్శనమిచ్చాయి. నిల్వల తరుగును కప్పిపుచ్చుకోవడానికి కొందరు మిల్లర్లు సంచుల కింద చెక్క దుంగలు, ప్యాడీ పొట్టు పెట్టి పైకి మాత్రం వడ్ల సంచులు ఉన్నట్టు భ్రమ కల్పించేందుకు ప్రయత్నించి దొరికిపోయిన ఘటనలు ఉన్నాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 380 కంటే ఎక్కువ రైస్ మిల్లులు ఉన్నాయి. ఇందులో దాదాపు 75 మిల్లులపై విజిలెన్స్ నిఘా పెట్టగా మాయమైన ధాన్యం విలువ సుమారు రూ. 350 కోట్లకు పైగా ఉన్నట్లు తేలింది. ఏటా తనిఖీల పేరిట నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతుండటంతో మిల్లర్ల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

## త్రిపుర డీజీపీ అనుమానాస్పద మృతి!

**తెలంగాణ బ్యూరో, సిరిన్యూస్ :**

త్రిపుర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విగతజీవిగా పడి ఉన్న ఆయనను సోమవారం పోలీసులు గుర్తించారు. అనురాగ్ ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉండొచ్చని వారు అనుమానిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు వివరాల మేరకు.. అనురాగ్ తన సర్వీస్ పిస్టల్‌తో కాల్చుకున్నారు. ఆయనను గోవింద్ భల్లభ్ పంత్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అనురాగ్ మరణానికి గల సరైన కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన త్రిపుర క్యాడర్ ఐపీఎస్. 2025 మే నెలలో త్రిపుర డీజీపీగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు త్రిపురలో డైరెక్టర్ జనరల్ (ఇంటెలిజెన్స్) గా పని చేశారు. ఆయన సీబీఐలో కూడా విశేషమైన సేవలు అందించారు.

# ఎల్‌నినో సవాళ్లకు రె'ఢీ'!



**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎల్‌నినో నేపథ్యంలో విద్యుత్ వినియోగం, పలు రంగాల్లో విద్యుత్ డిమాండ్, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై 'సిరి న్యూస్'తో పలు విషయాలు పంచుకున్నారు. వర్షాభావ పరిస్థితుల మూలంగా విద్యుత్ డిమాండ్‌లో సంభవించే పెరుగుదలను ముందుగానే అంచనా వేసి, రాష్ట్రంలోని ప్రతి గృహం, రైతు, పరిశ్రమ, వాణిజ్య సంస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం, ఇంధన శాఖ, టీజెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

**సిరి న్యూస్: విద్యుత్ పంపిణీ వ్యవస్థలో టెక్నాలజీని ఎలా జోడిస్తున్నారు?**

సీఎండీ: రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల క్రితం నిర్మించిన సబ్‌స్టేషన్లను ఆధునీకరిస్తూ, మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ నమూనాలో అత్యాధునిక మోడల్ సబ్‌స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రిమోట్ మానిటరింగ్, రిమోట్ ఆపరేషన్, డిజిటల్ కంట్రోల్ సిస్టమ్స్, ఆటోమేషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని దశలవారీగా అమలు చేస్తున్నామని వివరించారు.

**విద్యుత్ నిల్వ సామర్థ్యాన్ని ఎలా పెంచబోతున్నారు?**

సీఎండీ: భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్‌స్టేషన్లలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు, సౌర విద్యుత్ ఉత్పత్తి విస్తరణ, విద్యుత్ నిల్వ సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పగటిపూట ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్‌ను నిల్వ చేసి అవసరమైన సమయంలో వినియోగించే విధానాలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**ఎల్ నినో నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

సీఎండీ: ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. హైడల్ విద్యుత్ ఉత్పత్తి, థర్మల్ కేంద్రాల పనితీరు, బొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలను రోజువారీగా సమీక్షిస్తున్నామని తెలిపారు .

**వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా?**

సీఎండీ: వ్యవసాయ రంగానికి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండటంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణతో పాటు నీటి పొదుపు పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు.

**గృహ, వాణిజ్య విద్యుత్ పెరుగుతున్న నేపథ్యంలో మీ కార్యాచరణ?**

సీఎండీ: గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం ప్రతి సంవత్సరం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్లు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల బలోపేతం, వోల్టేజ్ మెరుగుదల పనులను వేగవంతం చేశామని తెలిపారు. ప్రజలకు విశ్వసనీయమైన, నాణ్యమైన విద్యుత్ సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**వినియోగదారుల ఫిర్యాదులకు పరిష్కారం అందుతుందా?**

సీఎండీ: డిజిటల్ మ్యాపింగ్, ఫీడర్‌డీటీఆర్‌వినియోగదారుల మ్యాపింగ్, రియల్‌టైమ్ మానిటరింగ్, ఫాల్ట్ లొకేషన్ సిస్టమ్స్, కృత్రిమ మేధ ఆధారిత విద్యుత్ నిర్వహణ, లోడ్ అంచనా, అవుటేజ్ విశ్లేషణ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యుత్ పంపిణీ వ్యవస్థలో విస్తృతంగా ప్రవేశపెడుతున్నామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**వినియోగదారులకు మీరిచ్చే సలహాలు**

సీఎండీ: ప్రజలు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంతో పాటు విద్యుత్ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు 1912 కాల్ సెంటర్, అధికారిక వాట్సాప్ సేవలు మరియు టీజీఎస్‌పీడీసీఎల్ డిజిటల్ వేదికలను వినియోగించాలి. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా, నాణ్యమైన విద్యుత్ సేవలే విద్యుత్ శాఖ లక్ష్యంగా, ఆధునిక సాంకేతికతతో తెలంగాణ విద్యుత్ రంగాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

# పరిపాలనను కమ్మేసిన ఎస్ఐఆర్.!.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 ( సిరి న్యూస్ ):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జిల్లానే పూర్తిగా ఆక్రమించేసింది. ఎటు చూసినా ఎస్ఐఆర్ హడావిడే కనిపిస్తోంది. నియోజకవర్గాల

నుంచి మండలాలు, డివిజన్లు, కాలనీలు, వరకు..రాజకీయ పార్టీల కార్యాలయాల మొదలుపెడితే మున్సిపల్ కార్యాలయాలు, జీహెచ్ఎంసీ సర్కిళ్లు, కలెక్టరేట్ వరకు ప్రస్తుతం ఒకటే చర్చ ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాల పరిశీలన, కొత్త నమోదులు, సవరణలు, అభ్యంతరాల స్వీకరణ వంటి కార్యక్రమాలతో రాజకీయ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఆశావహులు, కార్యకర్తలు, అధికారులు, బీఎల్‌వోలు, వివిధ శాఖల ఉద్యోగులు పూర్తిగా నిమగ్నమయ్యారు. దీంతో జిల్లాలో డివిజన్ల వారీగా సాధారణ పరిపాలన దాదాపు నెమ్మదించింది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు అన్నీ ఎస్ఐఆర్ హడావిడిలో వెనుకబడిపోయాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానిక వెళ్లినా, ఏ ప్రజాప్రతినిధిని కలిసినా, ప్రజలకు వినిపిస్తున్న సమాధానం ఒక్కటే, ఎస్ఐఆర్ డ్యూటీలో ఉన్నాం..తర్వాత చూస్తాం..

**జీహెచ్ఎంసీ ఎన్నికలే అసలు టార్గెట్.?..**

ఎస్ఐఆర్ పేరుతో రాజకీయ పార్టీలన్నీ క్షేత్రస్థాయిలో చురుగ్గా మారాయి. నిత్యం పరస్పర విమర్శలతో వేడెక్కే రాజకీయాలు ప్రస్తుతం ఓటర్ల జాబితాల చుట్టూనే తిరుగుతున్నాయి. మాజీ కార్పొరేటర్లు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, కొత్త ఆశావహులు అందరూ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల వివరాలపై దృష్టి పెట్టడం ప్రారంభించారు. దీంతో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలే అసలు లక్ష్యంగా ఈ హడావిడి సాగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది..

**పదవిలో ఉన్నప్పుడు ఎక్కడ.?..మాజీ కార్పొరేటర్లపై ప్రశ్నలు..**

పదవీకాలంలో డివిజన్ల సమస్యలను పట్టించుకోని మాజీ కార్పొరేటర్లు ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ఇంటింటికీ రావడంపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఐదేళ్లు కనిపించని మీరు, ఇప్పుడు ఓటర్ల జాబితాల కోసం మాత్రమే ఎందుకు గుర్తొచ్చారు? అంటూ నిలదీస్తున్నారు..

**ఓడిన అభ్యర్థులు..కొత్త ఆశావహుల సందడి..**

గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ఎస్ఐఆర్‌ను అవకాశంగా మార్చుకుని మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. మరోవైపు ఇప్పటివరకు రాజకీయాల్లో పెద్దగా కనిపించని కొత్త ఆశావహులు సైతం ఎస్ఐఆర్ శిబిరాల వద్ద ప్రత్యక్షమవుతుండటంతో టికెట్ రాజకీయాలు మొదలయ్యాయా? అనే చర్చ సాగుతోంది..

**ప్రజా సమస్యలకు..ఎస్ఐఆర్ సాకా?..**

మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నా..




తాగునీటి సమస్య వేధిస్తున్నా..రోడ్లు గుంతలమయమైనా..పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై స్పందన కోరినా..అధికారులు, సిబ్బంది నుంచి వినిపిస్తున్న సమాధానం ఒక్కటే, ఎస్ఐఆర్ పనుల్లో బిజీగా ఉన్నాం..దాదాపు అన్ని శాఖల సిబ్బంది ఎస్ఐఆర్ విధుల్లో నిమగ్నం కావడంతో సాధారణ పరిపాలన దెబ్బతింటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..

**జవాబు చెప్పాల్సింది ఎవరు?..**

ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి అవసరమే అయినప్పటికీ, అదే. సమయంలో ప్రజల నిత్య సమస్యలు కూడా పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు పరిపాలనను సమాంతరంగా కొనసాగించాలని, రాజకీయ నాయకులు కేవలం ఓటర్ల జాబితాలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలపై కూడా దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఎస్ఐఆర్ ముగిసే నాటికి ప్రజాగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు..

## హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

**హైదరాబాద్, జూలై 20, సిరిన్యూస్:**

హైదరాబాద్ నగరంలో ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సోమవారం శ్రీకారం చుట్టారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులతో పాటు హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ వంటి మహానగరంలో ప్రభుత్వ భూములపై పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని మంత్రులు పేర్కొన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు దశలవారీగా ఇళ్లను పారదర్శకంగా కేటాయిస్తామని స్పష్టం చేశారు. తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున అల్పాదాయ వర్గాల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోని ప్రభుత్వ భూముల్లోనే ఇళ్ల నిర్మాణం చేపట్టి వారి జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహిస్తామని, ఎలాంటి సిఫార్సులు, పైరవీలకు అవకాశం ఉండదని మంత్రులు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర వివరాలతో రూపొందించిన సమాచార పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ఇంటి పట్టాలను మహిళల పేరిటే జారీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో మహిళలకు సొంతింటిపై హక్కు కలగడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పేరు సూచిస్తూ నిర్వహించిన సామాజిక మాధ్యమాల పోటీలో విజేతగా నిలిచిన నల్గొండ జిల్లాకు చెందిన కొండా నాగరాజుకు రూ.లక్ష నగదు ప్రోత్సాహకాన్ని మంత్రులు అందజేశారు.

## అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యం: జూపల్లి కృష్ణారావు

**రంగారెడ్డి, జూలై 20, సిరిన్యూస్:**

అమరవీరులు కలలుగన్న తెలంగాణ నిర్మాణం, వారి ఆశయాల సాధనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొంటూ, వారి ఆశయాలను సాకారం చేస్తూ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో యువకులు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. "మా చావులతో తెలంగాణ రావాలి" అనే సంకల్పంతో ఆత్మబలిదానం చేసిన అమరవీరుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను భావితరాలు ఎప్పటికీ గుర్తుంచుకునేలా రాష్ట్రవ్యాప్తంగా స్మారక చిహ్నాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. షాద్‌నగర్‌లో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను యువతకు చేరవేయడంలో ఇలాంటి స్మారక స్థూపాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

# సుప్రీంకోర్టులో మరో నాలుగు జడ్జీల పోస్టులు

**న్యూఢిల్లీ, జూలై 20, సిరిన్యూస్:**

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన సుప్రీంకోర్టు (జడ్జీల సంఖ్య) సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ బిల్లును సభ ముందుంచారు. ఈ బిల్లు ఆమోదం పొందితే ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి 33 మంది ఉన్న జడ్జీల సంఖ్య 37కు పెరగనుంది. 1956లో అమల్లోకి వచ్చిన సుప్రీంకోర్టు (జడ్జీల సంఖ్య) చట్టంలో ఈ బిల్లు ద్వారా సవరణలు చేయనున్నారు. ఇదే అంశంపై కేంద్ర ప్రభుత్వం గతంలో ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టింది. వర్షాకాల సమావేశాల తొలి రోజే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**పెండింగ్ కేసుల భారం తగ్గించడమే లక్ష్యం**

ఈ సవరణ అమల్లోకి వస్తే ప్రధాన న్యాయమూర్తితో కలిపి సుప్రీంకోర్టు మొత్తం ఆమోదిత బలం 38కు చేరుకుంటుంది. ప్రస్తుతం ఆమోదిత పోస్టులన్నీ భర్తీ కాలేదని, జడ్జీల సంఖ్య పెరగడం ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించి వేగంగా న్యాయసేవలు అందించడమే లక్ష్యమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

**పార్లమెంట్‌కు ఉన్న అధికారం**

భారత రాజ్యాంగంలోని 124వ అధికరణం ప్రకారం సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను చట్టం ద్వారా నిర్ణయించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా సాధారణ మెజారిటీతోనే బిల్లును ఆమోదించవచ్చు. దీంతో ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే అవకాశాలు ఉన్నాయని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

**గతంలోనూ పలు దఫాలుగా పెంపు**

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను గతంలో కూడా పలు దఫాలుగా పెంచారు. 1956లో ప్రధాన న్యాయమూర్తితో కలిపి 10 మంది ఉన్న జడ్జీల సంఖ్యను 1960లో 13కు, 1977లో 17కు, 1986లో 25కు, 2008లో 30కు, 2019లో 34కు (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెంచారు. ఇప్పుడు మరో నాలుగు పోస్టులను చేర్చుతూ కేంద్ర ప్రభుత్వం తాజా సవరణను తీసుకొచ్చింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్



**రామాయంపేట, జూలై 20 (సిరి న్యూస్)**

మరణించిన కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ కొత్త స్రవంతి – రాజేందర్ గుప్తా. రామాయంపేట మండలం కాట్రియాలా గ్రామానికి చెందిన గడ్డం కలవ్వ అనారోగ్యంతో ఆదివారం (19-07-2026) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్కారు భూమి సైలెంట్ కూల్చివేతలు!



**అమీన్పూర్ జూలై 20 సిరి న్యూస్**

అమీన్పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను సోమవారం తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ జెసిబిల ద్వారా కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల పరిరక్షనే లక్ష్యం ప్రభుత్వ భూమి అక్రమిస్తే చూస్తూ ఊరుకునేది లేదు, ప్రతి ఇంచు భూమిని కూడా కాపాడుతాం. ప్రభుత్వ భూములను కొంతమంది గ్యాంగులుగా ఏర్పడి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ప్రజలు అలాంటి వ్యాపారుల మాటలు నమ్మి కొనుగోలు చేసి నష్టపోవద్దు అని తెలిపారు. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అక్రమ కట్టడాలు చేపట్టిన ప్రభుత్వ భూములను క్రయవి క్రయాలు చేసిన సంబంధిత వ్యక్తులపై ల్యాండ్ గ్రాఫింగ్ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది ఐలాపూర్ పరిధిలో ఎక్కడెక్కడ అక్రమణులు ఉన్నాయో రెవిన్యూ రికార్డుల ద్వారా సర్వే చేస్తున్నాం అక్రమనలు అన్ని తొలగించే వరకు ఈ డ్రైవ్, ఆగేదే లేదు అని స్పష్టం చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వెంకటాపూర్ లో బోనాల పండుగకు ఏర్పాట్లు.

**2 న గ్రామంలో బోనాల పండుగ.**

**31 న అమ్మవారి కుంకుమార్చన.1 న కల్యాణం.**

**ఆర్ వెంకటాపూర్ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి**



**రామాయంపేట, 20( సిరి న్యూస్)**

సోమవారం నాడు రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో నవదుర్గా మాత మందిరం వద్ద ఊరి అందరి పెద్దల సమక్షంలో బోనాల పండుగ ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందని ఆ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బోనాల పండుగ తేదీలు నిర్ణయించడం జరిగిందన్నారు.31-07-2026 శుక్రవారం నాడు అమ్మవారికి కుంకుమార్చన హోమం జరుపబడుతుందని,01-08-2026 శనివారం నాడు కళ్యాణం జరుపుబడుతుందని, 02-08-2026 బోనాల పండుగ జరుపాలని అన్ని కుల సంఘాల సమక్షంలో నిర్ణయించడం జరిగిందన్నారు.అందరు ఈ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొని అమ్మవారి క్రుపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఉమా సంజీవరెడ్డి (సర్పంచ్) వెంకటాపూర్ (అర్) కోరారు.

# సదాశివపేటలో వైభవంగా జగన్నాథ రథయాత్ర





- **ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**
- **ఐఇస్కాన్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా వేడుక**
- **భక్తిపారవశ్యంలో పట్టణ వీధులు**

**సదాశివపేట, జూలై 20 (సిరి న్యూస్):**

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను లాంఛనంగా ప్రారంభించారు. దుర్గమ్మ గుడి వద్ద ప్రారంభమైన ఈ రథయాత్ర శాస్త్రి రోడ్, హైవే, సుభాష్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా బసవ సదన్ వరకు కొనసాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ నినాదాలు చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు, ఆధ్యాత్మిక నాట్యాలు, సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిభావంతో మారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఇస్కాన్ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ రేణుక చిరు, సీడీసీ ఛైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంది కృష్ణ, నాయకులు సత్యనారాయణ, పృథ్వీ రాజ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. సదాశివపేటలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.

# కొంపల్లిలోని SIR-2026 కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి.

**కొంపల్లి.జులై.20(సిరి న్యూస్).**



288 డివిజన్ కొంపల్లి పరధిలోని నంది చౌక్ ,జయభేరి పార్క్‌లో నిర్వహించిన SIR-2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో సోమవారం నాడు ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అక్కడి డివిజన్ అధ్యక్షులు మోహన్ రెడ్డిని మరియు మాజీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని ఓటరు జాబితాలో పేర్లు చిరునామాలు మరియు ఇతర వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు విలువైనదని SIR-2026 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి తో పాటు డి.సి.సి కమిటీ జనరల్ సెక్రటరీ బైరి ప్రశాంత్ గౌడ్,అన్నారం గోపాల్ రెడ్డి,జిల్లా లెబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాధవి గోపాల్ రెడ్డి,ఏ – బ్లాక్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ రేణుక అశోక్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏరోళ్ల కృష్ణ,ఎస్.కె ఇబ్రహీం, శ్రీనివాస్ మరియు నియోజకవర్గ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 289 దూలపల్లి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 4 హెల్ప్ డెస్క్ ల ప్రారంభం.




**దూలపల్లి,జులై.20(సిరి న్యూస్).**

ప్రతి ఒక్కరికి ఓటు ఒక్క బలమైన ఆయుధమని దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని దూలపల్లి 289 దూలపల్లి డివిజన్ అధ్యక్షులు బైరి శివకుమార్ అన్నారు.సర్-కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కాలనీలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ సూచనలతో 60గజాలు.ఎస్.సి.బస్తి.120 కాలనీ.గ్రామా పంచాయతీ వద్ద అక్కడి బి.ఎల్.ఏలతో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఓటరుకు ఫామ్ అందజేయడం జరిగిందని వారందరు కూడా తిరిగి ఫామ్ లను బి.ఎల్.ఏ లకు అందజేయాలని ప్రతి ఒక బి.ఎల్.ఏ.అందరికి సహకరించాలని దానికి గాను వారితో మిట్టింగ్ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు చేశామని అన్నారు.ఒక్క మంచి పాలనకై ఒక్క మంచి నాయకుడిని ఎన్నుకోవాలంటే ప్రతి ఒక్కరికి ఓటు అనే ఆయుధంతో గ్రామాల అభివృది.పట్టణాల అభివృది జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఓటర్లకు వారు తెలిపారు.ఈ హెల్ప్ డెస్క్ లలో అనుభవంతో కూడిన వాలంటీర్లను డెస్క్ కి 4 చొప్పున నియమించామని సహాయం కోసం వారిని సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివకుమార్ తో పాటు పిఎసిఎస్ డైరెక్టర్ దప్పు నరేందర్,చింతల నాగరాజు,చింతల సాయి,దొడ్ల శీను,రాజేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన చిన్నారులకు జిఎంఆర్ అభినందనలు..

- **క్రీడల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలి**

**పటాన్చెరు, జులై 20 (సిరి న్యూస్):**



క్రీడా రంగంలో అంతర్జాతీయ గుర్తింపు సాధించిన బీరంగూడ చిన్నారులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. కరాటే పోటీల్లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన క్రేజీ క్రూ కరాటే అకాడమీ విద్యార్థులను సోమవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల్లో బీరంగూడకు చెందిన క్రేజీ క్రూ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. తమ ప్రతిభతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేష్, శివారెడ్డి, వెంకటేష్, మేరాజ్ ఖాన్, రామచందర్, రామకృష్ణ, అకాడమీ నిర్వాహకులు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనను కమ్మేసిన ఎస్ఐఆర్.!

- ఎస్ఐఆర్‌తో జిల్లా ఫుల్ బిజీ..
- ఎస్ఐఆర్‌తో పరిపాలన స్తంభించిందా.?
- అభివృద్ధికి తాత్కాలిక బ్రేక్?..
- ఇంటింటికీ రాజకీయాలు..నేతల ఫోకస్ ఓటర్లపైనే..
- ఎస్ఐఆర్‌లో బిజీ..సాకుతో అధికారులు..
- ప్రజలదొక్కటే ప్రశ్న..జవాబు చెప్పేదెవరు.?..




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 (సిరి న్యూస్**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జిల్లానే పూర్తిగా ఆక్రమించేసింది. ఎటు చూసినా ఎస్ఐఆర్ హడావిడే కనిపిస్తోంది. నియోజకవర్గాల నుంచి మండలాలు, డివిజన్‌లు, కాలనీలు, వరకు..రాజకీయ పార్టీల కార్యాలయాల మొదలుపెడితే మున్సిపల్ కార్యాలయాలు, జీహెచ్ఎంసీ సర్కిళ్లు, కలెక్టరేట్ వరకు ప్రస్తుతం ఒకటే చర్చ ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాల పరిశీలన, కొత్త నమోదులు, సవరణలు, అభ్యంతరాల స్వీకరణ వంటి కార్యక్రమాలతో రాజకీయ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఆశావహులు, కార్యకర్తలు, అధికారులు, బీఎల్‌వోలు, వివిధ శాఖల ఉద్యోగులు పూర్తిగా నిమగ్నమయ్యారు. దీంతో జిల్లాలో డివిజన్ల వారీగా సాధారణ పరిపాలన దాదాపు నెమ్మదించింది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు అన్నీ ఎస్ఐఆర్ హడావిడిలో వెనుకబడిపోయాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానిక వెళ్లినా, ఏ ప్రజాప్రతినిధిని కలిసినా, ప్రజలకు వినిపిస్తున్న సమాధానం ఒక్కటే, ఎస్ఐఆర్ డ్యూటీలో ఉన్నాం..తర్వాత చూస్తాం..




**జీహెచ్ఎంసీ ఎన్నికలే అసలు టార్గెట్.?..**

ఎస్ఐఆర్ పేరుతో రాజకీయ పార్టీలన్నీ క్షేత్రస్థాయిలో చురుగ్గా మారాయి. నిత్యం పరస్పర విమర్శలతో వేడెక్కే రాజకీయాలు ప్రస్తుతం ఓటర్ల జాబితాల చుట్టూనే తిరుగుతున్నాయి. మాజీ కార్పొరేటర్లు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, కొత్త ఆశావహులు అందరూ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల వివరాలపై దృష్టి పెట్టడం ప్రారంభించారు. దీంతో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలే అసలు లక్ష్యంగా ఈ హడావిడి సాగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది..

**పదవిలో ఉన్నప్పుడు ఎక్కడ.?..మాజీ కార్పొరేటర్లపై ప్రశ్నలు..**

పదవీకాలంలో డివిజన్‌ల సమస్యలను పట్టించుకోని మాజీ కార్పొరేటర్లు ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ఇంటింటికీ రావడంపై ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఐదేళ్లు కనిపించని మీరు, ఇప్పుడు ఓటర్ల జాబితాల కోసం మాత్రమే ఎందుకు గుర్తొచ్చారు? అంటూ నిలదీస్తున్నారు..

**ఓడిన అభ్యర్థులు..కొత్త ఆశావహుల సందడి..**

గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ఎస్ఐఆర్‌ను అవకాశంగా మార్చుకుని మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. మరోవైపు ఇప్పటివరకు రాజకీయాల్లో పెద్దగా కనిపించని కొత్త ఆశావహులు సైతం ఎస్ఐఆర్ శిబిరాల వద్ద ప్రత్యక్షమవుతుండటంతో టికెట్ రాజకీయాలు మొదలయ్యాయా? అనే చర్చ సాగుతోంది..

**ప్రజా సమస్యలకు..ఎస్ఐఆర్ సాకా?..**

మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నా..తాగునీటి సమస్య వేధిస్తున్నా. . రోడ్లు గుంతలమయమైనా..పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై స్పందన కోరినా..అధికారులు, సిబ్బంది నుంచి వినిపిస్తున్న సమాధానం ఒక్కటే, ఎస్ఐఆర్ పనుల్లో బిజీగా ఉన్నాం..దాదాపు అన్ని శాఖల సిబ్బంది ఎస్ఐఆర్ విధుల్లో నిమగ్నం కావడంతో సాధారణ పరిపాలన దెబ్బతింటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..

**జవాబు చెప్పాల్సింది ఎవరు?..**

ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి అవసరమే అయినప్పటికీ, అదే. సమయంలో ప్రజల నిత్య సమస్యలు కూడా పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు పరిపాలనను సమాంతరంగా కొనసాగించాలని, రాజకీయ నాయకులు కేవలం ఓటర్ల జాబితాలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలపై కూడా దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఎస్ఐఆర్ ముగిసే నాటికి ప్రజాగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు..

# శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణంలో కీలక దశ

- స్లాబ్ పనులకు శ్రీకారం
- అంబేద్కర్ కాలనీలో వేగంగా కొనసాగుతున్న ఆలయ నిర్మాణం
- సొంత నిధులతో ఆలయాన్ని నిర్మిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల, జూలై 20 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయం మరో కీలక దశకు చేరుకుంది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో నిర్మిస్తున్న ఈ ఆలయంలో సోమవారం స్లాబ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీ ప్రజల చిరకాల ఆకాంక్ష మేరకు ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకు రావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ కాలనీలో ఆలయ నిర్మాణం శరవేగంగా కొనసాగుతుండటంతో స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయం పూర్తయితే కాలనీ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రమేష్, కుమార్ గౌడ్, నాయకులు వెంకట్రాం రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తుడుం రవి, డప్పు శ్రీను, తుడుం రాజు, లింగం, రాజు, సుధాకర్, అర్జున్, కె. రమేష్, కాలనీవాసులు, సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను అధిగమించేలా సమన్వయంతో పనిచేయాలి

- సబ్‌స్టేషన్ల పనుల్లో జాప్యం వద్దు.. తక్షణమే పూర్తి చేయాలి
- సంగారెడ్డిలో అధికారులపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆగ్రహం
- సిద్ధాపూర్ కాలనీలో తాగునీటి కష్టాల పట్ల ఆందోళన..




**సంగారెడ్డి, జూలై 20 (సిరి న్యూస్):**

ఎల్‌నినో ప్రభావం, వేసవి పరిస్థితుల నేపథ్యంలో సంగారెడ్డి నియోజకవర్గంలో ఎదురవుతున్న విద్యుత్, తాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులను నిలదీస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సంగారెడ్డి నియోజకవర్గానికి మంజూరైన నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ఈ సబ్‌స్టేషన్లు అత్యంత కీలకమని, వీటిని తక్షణమే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎమ్మెల్యే అభ్యంతరాల పట్ల స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ, నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. సదాశివపేట పట్టణంలోని 8, 9 వార్డుల పరిధిలో ఉన్న సిద్ధాపూర్ కాలనీలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అమృత్ పథకం కింద జరుగుతున్న పనులు ఆశించిన స్థాయిలో లేవని, పనులను వేగవంతం చేసి నిరంతర తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని ఎమ్మెల్యే కోరారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్, తాగునీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని చింత ప్రభాకర్ సూచించారు. విద్యుత్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

# బండలగూడలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

**మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్**



**పటాన్‌చెరు, జూలై 20 (సిరి న్యూస్):**

జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి తదితర మౌలిక సదుపాయాల సమస్యలను మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, పారిశుధ్య సిబ్బందితో కలిసి గ్రామంలోని సమస్యలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు.గ్రామంలో రెండు రోజులకు ఒకసారి మాత్రమే తాగునీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బోర్లను మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని జలమండలి అధికారులకు సూచించారు.బండలగూడలోని మౌలిక సదుపాయాల సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, దశలవారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు శేఖర్, అస్మాబేగం, పార్వతమ్మ, పద్మ, మల్లేష్, జంగులు, శ్రీనివాస్, సత్తారు తదితరులు పాల్గొన్నారు.

# అభిలాష వొకేషనల్ సెంటర్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం..

**కార్యక్రమంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి, సింధు**



**రామచంద్రపురం, జూలై 20 (సిరి న్యూస్):**

బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ డిసేబుల్డ్ చిల్డ్రన్‌లో సేల్స్‌ఫోర్స్, నిర్మాణ్ సంస్థల సంయుక్త సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విజ్ఞప్తి మేరకు సేల్స్‌ఫోర్స్, నిర్మాణ్ సంస్థల సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని ప్రత్యేక అవసరాల విద్యార్థులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి వారిని అభినందించారు.గతంలో కూడా సేల్స్‌ఫోర్స్ సంస్థ సహకారంతో బొంబాయి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, సామాజిక సేవలో నిరంతరం భాగస్వామ్యమవుతున్న సేల్స్‌ఫోర్స్, నిర్మాణ్ సంస్థలకు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల తరపున ఆదర్శ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రిన్సిపాల్ నీలిమ, సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులు సుదీప్ కంచర్ల, అభినేష్ బద్దం, నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు నీరజ, మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు దేవేంద్ర చారి, పాటి సత్యనారాయణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ తండాలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన....

**సర్పంచ్ చౌహాన్ రాణి రాజు.**



**రామాయంపేట, జులై (సిరి న్యూస్ )**

రామాయంపేట మండలంలోని కిషన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఘన, ద్రవ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చౌహాన్ రాణి రాజు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో ప్రతిరోజూ పంచాయతీ చెత్త బండి ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నట్లు వెల్లడించారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు మొత్తం నాలుగు రకాలుగా వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.గ్రామ ప్రజలు కూడా చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామ వాతావరణం ఏర్పడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య పరీక్షలే గ్రామస్తులకు రక్ష



**మునిపల్లి, జూలై 20 (సిరి న్యూస్):**

మునిపల్లి మండల పెద్దలోని గ్రామంలో గ్రామ సర్పంచ్ హనుమంతు రాజు, ఉప సర్పంచ్ మన్నే ప్రేమానంద్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించగా, 140 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు.పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం, ప్రత్యేక పరీక్షలు, శస్త్రచికిత్సల అవసరం ఉన్న 21 మందిని వైద్యులు ఆసుపత్రికి ఎంపిక చేశారు. ఎంపికైన వారికి మంగళవారం ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి ఆసుపత్రికి తరలిస్తామని నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్ డాక్టర్ సంజయ్, గైనకాలజిస్ట్ డాక్టర్ రవి, ఆర్థోపెడిక్ నిపుణురాలు డాక్టర్ పూర్వి హోసాద్ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షా నికి చిత్తడి !

### జయభేరి కాలనీవాసుల దుస్థితి



**కొంపల్లి.జులై.20(సిరి న్యూస్).**

నిన్న కురిసిన చిన్నపాటి వర్షానికే కొంపల్లి డివిజన్ లో పలు కాలనీలు పూర్తిగా డ్రైనేజి మురుగు నీటితో దుర్వాసతో నిండింది.కొంపల్లిలోని జయభేరి పార్క్ కానిలో నంది చౌక్ వద్ద పూర్తిగా డ్రైనేజిలో వర్షపు నీరు చేరడంతో కాలనీలోని మ్యాన్ హోల్స్ నుండి పూర్తిగా నీరు బయటికి పొంగిపోవడంతో ఒక్కసారిగా దుర్వాసనతో కాలనీలోని ప్రజలు ఇబ్బందులు పడ్డారు.సమాచారం అందుకున్న హైడ్రా బృందం అక్కడికి చేరుకొని మోటార్ సహాయంతో నీటిని బయటికి పంపించారు.సోమవారం స్థానికంగా మార్కెట్ కావడంతో కాలనీలోని ప్రజలు అడుగు బయట పెట్టాలంటే నానా ఇబ్బందులు పడ్డారు.పక్కనే ఉన్న కాలువ పూర్తగా ఆక్రమణకు గురికావడంతో వర్షం వస్తే నీరు పూర్తిగా గేట్ల ముందు నిలుస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీటి నుండి కాలనీ ప్రజలను కాపాడాలని వేడుకున్నారు.

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి




**తూప్రాన్ జులై 20 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని సమీకృత భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ బావయ్య మాట్లాడుతూ రెవిన్యూ పరమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారము ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భూ రికార్డుల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే ప్రజావాణిలో పరిశీలించడం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చించడం వీలైనంత తొందరలోనే సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సి హెచ్ సి సూపర్ ఇండెంట్ డాక్టర్ అమర్ సింగ్ సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## మెదక్ బీజేవైఎంకు కొత్త సారథి

### జిల్లా అధ్యక్షుడిగా ఎదుళ్లపల్లి యువ నాయకుడు శ్రీనివాస్ గౌడ్

**వెల్దుర్తి, జులై 20, (సిరి న్యూస్ ):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యువతతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శ్రీనివాస్ గౌడ్‌కు జిల్లా స్థాయి కీలక బాధ్యత దక్కడం పట్ల వెల్దుర్తి మండలంతో పాటు ఎదుళ్లపల్లి గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, యువతను మరింత సంఘటితం చేస్తూ మెదక్ జిల్లాలో బీజేవైఎంను బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలపై అనుచిత వ్యాఖ్యల పట్ల పోలీసులకు యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు

- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలను దూషించిన వారిపై చర్యల కోసం డిమాండ్
- సోషల్ మీడియాలో వైరలవుతున్న వీడియోలపై నిరసన
- సరూర్ నగర్ సభ వేదికగా హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణ




**సంగారెడ్డి, జూలై 20 (సిరి న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీలపై సోషల్ మీడియాలో అత్యంత అభ్యంతరకరమైన, అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంగారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మున్నూరు రోహిత్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదును ఎస్‌హెచ్‌ఓకు సమర్పించారు. జూలై 18న సరూర్ నగర్‌లో జరిగిన యువ సంగ్రామ సభ సందర్భంగా కొందరు వ్యక్తులు కాంగ్రెస్ అగ్రనేతలను ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సదరు వీడియోలో ఉన్న వ్యక్తులు సమాజంలో హింసను ప్రేరేపించేలా, రాజకీయ నాయకులపై ద్వేషాన్ని పెంచేలా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బహిరంగ వేదికలపై ఇటువంటి బాధ్యతారహితమైన భాషను ఉపయోగించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని మున్నూరు రోహిత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసేలా ఉన్న ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి, వీడియోలో ఉన్న వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే, ఈ అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రచారం చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి నియోజకవర్గ ప్రెసిడెంట్ వెంకట్, వైస్ ప్రెసిడెంట్ రోహిత్, నాయకులు వంశిధర్ రెడ్డి మరియు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి సమస్యలపై ప్రత్యేక దృష్టి !





- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన

**కొంపల్లి.జులై.20(సిరి న్యూస్).**

288 కొంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన ప్రత్యేక దృష్టి పెట్టారు.సోమవారం నాడు వన్ డే-వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్-56 పరిధిలోని కొంపల్లి వార్డ్ లోని నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ అక్కడి అన్ని పార్టీల నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించిన కమిషనర్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పట్టణ సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి త్వరిత గతిన పరిష్కరించేందుకు ఉద్దేశించబడిందని అధికారులు తెలిపారు.అనంతరం ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో డివిజన్ లోని ఉన్న డ్రైనేజీ,పారిశుధ్యం,వీధి దీపాలు,రోడ్లు,పార్కులు తదితర అంశాలపై స్థానికులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.వాటిపై సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.వర్షాకాల రావడంతో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ లావణ్య,సంబంధిత విభాగాల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు సభ్యులు,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు,కాలనీ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర ఉపాధ్యాయ శిక్షణతో బోధన నైపుణ్యాల మెరుగుదల

- జడ్‌పీహెచ్‌ఎస్ అన్నారంలో మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభం

**గుమ్మడిదల, జూలై 20( సిరి న్యూస్):**



ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా నిర్వహిస్తున్న మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం జడ్‌పీహెచ్‌ఎస్ అన్నారం పాఠశాలలో ప్రారంభమైంది. తొలి రోజు ఫస్ట్ స్పెల్‌కు చెందిన ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా గుమ్మడిదల మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పౌలీనా పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని, విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు పెంపొందించేలా తరగతి గది బోధన సాగించాలని ఆమె సూచించారు.శిక్షణలో వివిధ సబ్జెక్టులపై రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. గణిత ఆర్‌పీలుగా టేకులపల్లి సునీత, తెలుగు ఆర్‌పీగా ఝాన్సీ లక్ష్మి, నాగరాజు, ఇంగ్లీష్ ఆర్‌పీగా సిద్దయ్య పాల్గొని అంశాల వారీగా శిక్షణ అందించారు. తరగతి గది బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యాసం, సబ్జెక్టు బోధనలో నైపుణ్యాల పెంపు, అభ్యాస ఫలితాల సాధన, సమర్థవంతమైన బోధనా వ్యూహాలపై ఉపాధ్యాయులకు సమగ్రంగా శిక్షణ అందించారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.

- బాలికల,మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై చట్టం కఠినంగా వ్యవరిస్తుంది.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

**మెదక్ జూలై 20(సిరి న్యూస్)**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు చాకలి ప్రవీణ్ 21కు జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి శ్రీనివాస రావు తెలిపారు.మెదక్ జిల్లా హవేళి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతానికి చెందిన 17 సంవత్సరాల బాలికను బెదిరించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడగా బాధిత బాలిక గర్భం దాల్చిందన్నారు.ఆమె స్నానం చేస్తున్న సమయంలో కడుపు ఎత్తుగా కనిపించడంతో అనుమానం వచ్చిన తన మేనత్త ప్రశ్నించగా, నిందితుడు ఇంట్లోకి వచ్చి బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక వెల్లడించిందన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హవేళి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఏఎస్సై డి. విఠల్ కేసు నమోదు చేశారు.నాటి దర్యాప్తు అధికారులు,మెదక్ రూరల్ సీఐ పలవెల్లి, మెదక్ డియస్పి కృష్ణ మూర్తి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి,అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసు విచారణ సందర్భంగా భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేత బాధిత బాలికకు సాక్ష్యం చెప్పే విషయంలో అవసరమైన సహకారం అందించారన్నారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి నిందితుడిపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో లైజనింగ్ అధికారి ఎస్సై విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీవో గౌస్ కేసులో సహకరించారు.ఈ కేసులో శిక్ష పడేవిధంగా కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఆపదలో కాంగ్రెస్ అండ..

- అనారోగ్య బాధితుడికి అండ..
- సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..
- కాంగ్రెస్ నాయకుల మానవత్వం..
- కృషిద్ ఖాన్ కుటుంబానికి ఊరట..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 ( సిరి న్యూస్ ):**

అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన కృషిద్ ఖాన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు మాజీ వైస్ చైర్మన్ ఎం. లక్ష్మణ్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ డైరెక్టర్ నల్లోల రాజేందర్ చేతుల మీదుగా కృషిద్ ఖాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నల్లోల రాజేందర్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలబడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటాం. మా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ప్రజల కళ్లలో కన్నీళ్లు చూడలేం. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు చేయూత నివ్వడం మా బాధ్యత అని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే నిజమైన సేవ అని అన్నారు. ఈ సందర్భంగా కృషిద్ ఖాన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అనారోగ్య సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండి రమేష్, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అవసరమైన వారికి సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మక్సుద్ అలీ, శివ యాదవ్, కుమార్ స్వామి, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు..

# చిత్తాపూర్‌లో హరిత విప్లవం..

- చిత్తాపూర్‌లో ఇంటింటికీ మొక్కల పంపిణీ..
- పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం..
- పూల, పండ్ల మొక్కలతో గ్రామానికి హరిత శోభ..
- మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపు..




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 20 (సిరి న్యూస్)**

పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న మొక్కల పంపిణీ కార్యక్రమానికి చిత్తాపూర్ గ్రామంలో విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటి ఆవరణలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు పెంచేలా ప్రజలను ప్రోత్సహిస్తూ మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సర్పంచ్ ఓరం కమల, ఉపసర్పంచ్ తీగుళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి కుటుంబానికి పూల మొక్కలు, పండ్ల మొక్కలను అందజేశారు. పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కను నాటి, దానిని చెట్టుగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగుళ్ల భాగ్య, కునారపు రాజన్న, ఎంబడి మహేందర్, జంబి లక్ష్మయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొని మొక్కల పంపిణీలో సహకరించారు. గ్రామాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు..

# ఓటు చోరిని అరికట్టాలి.!

- 'సర్' ప్రక్రియలో నాయకులందరు భాగస్వామ్యం కావాలి.
- 80శాతం పూర్తయిన సవరణ కార్యక్రమం
- బిఎల్ఓ ల పాత్ర కీలకం ప్రతి ఓటును నమోదు చేయాలి.
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



**మెదక్ జూలై, 20(సిరి న్యూస్)**

ప్రతి బిఎల్ఓ బాధ్యతగా పనిచేసి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్ లో నిర్వహించిన ఓటర్ జాబితా సామగ్ర సవరణ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ సమగ్ర సవరణ సామర్థవంతంగా చేసిన బిఎల్ఓ లను రాహుల్ గాంధీతో కల్పించి ఆయనతో సన్మానం చేయిస్తామన్నారు. ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్ )బి ఎల్ ఓ లు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడిగా అందరు కలిసి 100% పూర్తి చేయాలని సూచించారు.ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీ కార్యక్రమానికి పాల్పడుతుందని అందుకు ఉదాహరణ పశ్చిమబెంగాలని ఉదహరించారు. మెదక్ నియోజకవర్గంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎమ్మెల్యే గారి నాయకత్వంలో 80 శాతం పూర్తయిందని మిగిలిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగించే విధంగా ముందుకు నడవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఓటు ధనవంతుడైన, కడు పేదవాడైన ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరు కూడా సమగ్ర సవరణ పట్ల అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తమ గ్రామాల్లో వార్డులలో అందరికి ఓటు హక్కు పొందేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్,మైనారిటీ చైర్మన్ సూఫీ జానీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు, పాపన్నపేట మండలం అధ్యక్షులు నరేందర్ గౌడ్, మెదక్ మండల అధ్యక్షులు నాగరాజు, హవేలి ఘనపూర్ మండల అధ్యక్షులు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బోయిన్‌పల్లిలో ఎస్ఐఆర్‌కు వేగం పెంచిన కాంగ్రెస్..

ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఎస్ఐఆర్ స్పీడ్..
ఇంటింటా ఓటరు అవగాహన కార్యక్రమాలు..
ప్రతి అర్హుడి ఓటు నమోదు లక్ష్యం..
బండి రమేష్ ఆదేశాలతో కాంగ్రెస్ దూకుడు..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 ( సిరి న్యూస్ ):**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)ను విజయవంతం చేసేందుకు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేసింది. కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ డైరెక్టర్ నల్లోల రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన యువత, కొత్త ఓటర్లు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి, మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఎస్ఐఆర్ ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. డివిజన్‌లోని ప్రతి ప్రాంతంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి దరఖాస్తు ప్రక్రియలో సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు, ప్రతి ఓటుకు భద్రత అనే లక్ష్యంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని నల్లోల రాజేందర్ తెలిపారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో పనిచేస్తోందన్నారు.. ఈ కార్యక్రమంలో శివ యాదవ్, కుమార్ స్వామి, మహమ్మద్ ఇమ్రాన్ మక్సుద్ అలీ, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజేషన్ కిట్ల పంపిణీ

**మిరుదొడ్డి, జూలై 20, ( సిరి న్యూస్ ):**

వర్షాకాలం నేపథ్యంలో చెప్యాల గ్రామ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి సోమవారం శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కమటం అంకిత నరేష్ కార్మికులకు కిట్లను అందజేసి మాట్లాడుతూ వర్షాకాలంలో కార్మికులకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యల్లో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రతి కిట్ లో గ్లోవ్స్, మాస్కులు, సబ్బులు, శానిటైజర్ తదితర సామగ్రి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవీన్ రెడ్డి, అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులుగా మండల శ్రీరాములు

**చేర్యాల రూరల్, జూలై 20, ( సిరి న్యూస్ ):**

చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి దారుల చేర్యాల సంఘం అధ్యక్షులుగా మండల శ్రీరాములు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గంలో కుందారపు యాదగిరి, మండల శ్రీరాములు, రచ్చ మల్లేశం, బూర గంగాధర్, సిరిమల్లె నరసింహులు, ఆడెపు చంద్రయ్య, గోనె లక్ష్మీనారాయణ, కుందారం కళావతి, వెంగళదాసు రాజమ్మ తదితరులు తొమ్మిది మంది ఉన్నారు. ఈ సందర్భంగా చేర్యాల సొసైటీకి ఎన్నికైన అధ్యక్షులు మండల శ్రీరాములు మాట్లాడుతూ మగ్గం నడిపించే ప్రతి వ్యక్తికి తన సహాయ సహకారాలు ఉంటాయని, ఇప్పటికే చేర్యాల్లోని సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించానని, రాబోయే రోజుల్లో జిల్లాలోనే మన సొసైటీ ముందుండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు గెలుపొందిన వారందరినీ సన్మాణిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగారావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, చేర్యాల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వెలుగుల దుర్గయ్య ప్రసాద్, ఎండి ఖాజా, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, బోయిని రాజు, పల్లె కనకయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు కొక్కుల సురేందర్, దూడెం వెంకన్న, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు...

## ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలి

సిద్దిపేట కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**మిరుదొడ్డి, జూలై 20, ( సిరి న్యూస్ ):**

మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం నిధులకు సర్పంచ్ తో పాటు ఉప సర్పంచులకు కూడా జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని కోరుతూ సిద్దిపేట జిల్లా ఉప సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచుల పోరం జిల్లా అధ్యక్షులు మాదుగూరి రాజు మాట్లాడుతూ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఇప్పటికే సర్పంచ్ తో పాటు ఉప సర్పంచులకు కూడా జాయింట్ చెక్ పవర్ అమల్లో ఉందని తెలిపారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లాలో కూడా అమలు చేయాలని కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వడం వల్ల మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ నిధుల దుర్వినియోగం జరగకుండా ఉంటుందని, పారదర్శకత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల పోరం అధ్యక్షులు మన్నె స్వామి, నారాయణరావు పేట మండల ఉప సర్పంచుల పోరం అధ్యక్షులు బింగ నవీన్, మిరుదొడ్డి మండల పోరం అధ్యక్షులు పర్శరాములు, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంగు మచ్చలకు ఇంటి చిట్కా

చాలామంది ముఖంపై, కళ్ల చుట్టు, ముక్కు మీద మంగు మచ్చలు ఏర్పడుతుంటాయి. వాటిని పోగొట్టుకోవాలంటే.. ఈ చిట్కా పాటించండి.

కలబంద గుజ్జు, రోజ్ వాటర్ సమపాళ్లలో తీసుకుని కలపాలి. అందులో రెండు చుక్కల నిమ్మరసాన్ని కలపాలి. ఈ మూడింటినీ బాగా కలిపి పేస్ట్ చేసి మంగు మచ్చల మీద పూయాలి. పది నిమిషాల తర్వాత నీటితో కడగాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సరి. అయితే ఈ చిట్కా పాటించేటప్పుడు ఎండ తగలకూడదు. హెయిర్ డ్రై లాంటివి వాడకూడదు. కచ్చితంగా వేసుకోవాల్సి వస్తే మంగు మచ్చలపై మాయిశ్చరైజర్ లేదా పాల మీగడ పూసుకోవాలి.



# పని ఒత్తిడి.. ఆడవాళ్లకే ఎక్కువ



ఈ రోజుల్లో ఒత్తిడి లేనిది ఎవరికి? చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు.. అందరికీ కామన్ అయిపోయింది. అయితే, ఇంట్లో ఉండే ఒత్తిడి వేరు. పని చేసే చోట ఉండే ఒత్తిడి వేరు. మగవారితో పోలిస్తే ఆడవాళ్లు ఎక్కువగా పని ఒత్తిడికి గురవుతున్నారు. ఈ విషయం తాజాగా యువర్ దోస్త్ అనే సంస్థ చేసిన స్టడీలో తేలింది.

'ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్ ఆఫ్ ఎంప్లాయీస్' పేరుతో యువర్ దోస్త్ అనే సంస్థ ఐదు వేలమందిపై చేసిన సర్వేలో తెలిసింది. ఇదే కాదు ఇప్పటికే చాలా అధ్యయనాలు ఈ విషయాన్ని చెప్పాయి. ఎందుకు ఆడవాళ్లు అంతగా ఒత్తిడికి గురవుతున్నారంటే.. కుటుంబ బాధ్యతలు, ఆఫీసు పనుల భారం మధ్య సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందులు మొదటి కారణం. ఆ తర్వాత బాధ్యతలు పెరగడం, రోజూవారీ పనులు పూర్తి కాకపోవడం, కో– ఆర్డినేషన్ లేనప్పుడు, పోటీతత్వం, చాడీలు, అదనపు పని భారం, అతి విశ్వాసం.. ఇవన్నీ ఒత్తిడికి కారణాలే. ఇవి శారీరకంగా, మానసికంగా దెబ్బతీస్తాయి.



## ఇలా తగ్గుతుంది

- పని చేసే చోటు ఆహ్లాదకర వాతావరణంలో సౌకర్యంగా ఉండాలి. అలా లేకపోతే అందుకు తగ్గట్లు మార్చుకోండి.
- ఎంత పని ఉన్నా.. చిన్న విరామం అవసరం. గంటకోసారైనా లేచి అటు ఇటూ తిరగాలి.
- ఒత్తిడిలో ఉంటే కాఫీ, టీలకు బదులు ఓ కప్పు గోరు వెచ్చని నీళ్లు లేదంటే గ్రీన్‌టీ తాగండి.
- ఒత్తిడి కారణంగా కొందరు ఏది పడితే అది తినేస్తారు. కానీ, అది సరికాదు. దానిబదులు ఒమెగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉండే అవిసె గింజలు, వాల్ నట్స్, సీడ్స్ వంటివి తినాలి. ఆ యాసిడ్స్ నేచురల్గా ఒత్తిడిని తగ్గించడంలో సాయపడతాయి. దాంతో మనసు ప్రశాంతంగా ఉంటుంది.
- సరైన ప్రణాళిక వేసుకుంటే పనులు త్వరగా పూర్తి అవుతాయి. దీంతో పాటు యోగా, ధ్యానం వంటివి చేయాలి.

# అతి చేస్తే.. అధోగతి! ఆమె కథే.. ఉదాహరణ

అసలు ఐఏఎస్ అంటే.. అదొక పర్వతం లాంటిది. దాన్ని ఢీ కొట్టాలంటే సాదాసీదాగా చదివితే సరిపోదు. దీక్ష, పట్టుదల, తపన, నిరంతర అధ్యయనం, అంకిత భావం.. ఇలా అన్నీ ఉండాలి. అప్పుడే శ్రద్ధగా, ఏకాగ్రతతో చదవగలరు. అలా రాత్రనక.. పగలనక.. గంటలు గంటలు నిరాటంకంగా చదివి ఐఏఎస్ పరీక్ష రాస్తారు. వంద మంది పోటీ పడితే.. పదుల సంఖ్యలో నెగ్గుకొస్తారు. అంత కష్టపడితే గానీ ఐఏఎస్ కావాలన్న ఆశ నెరవేరుతుంది. ఒక పేద విద్యార్థి ఎంత కష్టపడితే ఆ స్థాయికి వెళ్లగలడో "12th ఫెయిల్" అనే సినిమాలో చక్కగా చూపించారు. తినడానికి తిండి లేక, ఊరుకాని ఊరిలో పొట్టకూటికి తిప్పలు పడుతూ, చదివి ఐఏఎస్ సాధిస్తాడు. అది ఒక సినిమా కాదు. అదొక బయోపిక్. నిజంగా అలాంటి ఐఏఎస్లు మన మధ్య ఉన్నారు. కానీ, ఇదే సమాజంలో పూజా ఖేద్కర్ లాంటివాళ్లు కూడా ఉన్నారని ఈ మధ్యనే తెలిసింది.

ఆర్థికంగా సపోర్ట్ ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు ఐఏఎస్ కావాలంటే.. తెలివి, సామర్థ్యం, తపన వంటివి ఉంటే చాలు. అది అయినా తమ సొంత కష్టం, టాలెంట్ తోనే సాధ్యపడుతుంది. కానీ, లక్ష్యానికి అడుగు దూరంలో ఉన్నప్పుడు ఇంకా ఓర్పుతో, నేర్పుతో మసలుకోవాలి. ఇవన్నీ తెలియకుండానే ఐఏఎస్ వరకు వెళ్లిపోతారా? అంటే.. పూజను చూస్తే అలానే అనిపిస్తుంది. ఇప్పుడు ఐఏఎస్ పరీక్షలకు సిద్ధమయ్యేవాళ్లకు, ఆల్రెడీ ట్రైనీలుగా ఉన్న ఐఏఎస్లకు పూజా ఖేద్కర్ స్టోరీ ఒక వార్నింగ్ బెల్ లాంటిది. అసలు ఇంతకీ ఆమె ఎవరు ఏం చేసింది? ఫలితంగా ఏం అనుభవిస్తుందో వివరంగా తెలుసుకుందాం.



మహారాష్ట్రకు చెందిన 34 ఏండ్ల పూజ ఖేద్కర్.. ప్రొబెషనరీ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహించేది. ఆ స్థాయికి వెళ్లిందంటే టాలెంట్ ఉందనే అనుకుంటారు అంతా. కానీ, ఆమె టాలెంట్ ఎందులో చూపించిందంటే.. ట్రైనీకి, అధికారికి తేడా తెలుసుకోకుండా గొంతెమ్మ కోరికలు కోరడం మొదలుపెట్టింది. ఐఏఎస్ అధికారికి ఉండే సౌకర్యాలు ట్రైనీగా ఉన్న తనకు కల్పించాలని డిమాండ్ చేసింది. దాంతో వివాదాల్లోకి వచ్చింది పూజా.

## అమ్మానాన్నలు కూడా..

అసలే వివాదాల్లో చిక్కుకుంది కూతురు. ఈ నేపథ్యంలో ఆమెకి సపోర్ట్ నిలిచారు ఆమె తల్లి దండ్రులు. తన కూతురు చేసింది తప్పు కాదని, ఆమె అడిగినవన్నీ చేసి పెట్టమన్నారు. అయితే, ఆమె తల్లి భూవివాదంలో ఒక రైతును తుపాకీతో బెదిరించి క్రిమినల్ కేసులో ఇరుక్కుంది. దీంతో పాటు పుణెకి సమీపంలో నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ పరిశ్రమ దాదాపు రెండు లక్షల ఆస్తిపన్ను కట్టని కారణంగా పింప్రీ – చించ్వాడ్ పురపాలక అధికారులు సీజ్ చేశారు.

## పేర్లు మార్చి.. మాయ చేసి

ఆమె నకిలీ పత్రాలతో యూపీఎస్సీ క్లియర్ చేసింది. ఈ నేపథ్యంలో 2009 నుంచి 2023 వరకు 15 వేల మందికి పైగా ఐఏఎస్ అభ్యర్థుల వివరాలు మళ్లీ పరిశీలిస్తే.. సీఎస్ఈ నిబంధనల ప్రకారం అనుమతించిన దానికంటే ఎక్కువసార్లు ఆమె సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసినట్టు తేలింది. అలా రాసిన అభ్యర్థులు ఎవరూ లేరే లేరు. అందుకోసం పూజ తన పేరుతోపాటు తన అమ్మానాన్నల పేరును కూడా మార్చు చేసింది. అలా చాలాసార్లు సివిల్స్ రాసింది. మోటారు వెహికల్స్ చట్టాన్ని ఉల్లంఘించి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, వీఐపీ నెంబర్ ప్లేట్లను వాడింది. 21 సార్లు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించింది. ఆమె నాన్ క్రిమిలేయర్, వైద్య ధ్రువీకరణలు కూడా వివాదస్పదం అయ్యాయి.



## చాప్టర్ క్లోజ్

ఈ వివాదం నేపథ్యంలో ప్రొబెషన్ నిలిపి వేసి, ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రీ జాతీయ అకాడమీకి తిరిగి రావాలని కోరితే అక్కడికీ వెళ్లలేదు. ఇలా తప్పు మీద తప్పు చేస్తూ పోయింది పూజా. ఇప్పటికే ఆమెపై ఫోర్జరీ కేసు కూడా నమోదయ్యింది. దాంతోపాటు యూపీఎస్సీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. జులై 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వమని యూపీఎస్సీ ఆదేశాలిచ్చింది. కానీ ఆమె ఆగస్టు 4 వరకు గడువు కావాలని కోరింది. అందుకు తిరస్కరించి జులై 30 వరకు గడువు ఇచ్చింది. ఇదే చివరి అవకాశం అని స్పష్టం చేసింది. అయినా ఆమె తన సమాధానాన్ని సమర్పించలేదు. అందువల్ల సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ 2022లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేశారు. భవిష్యత్తులో రాయకుండా శాశ్వతంగా డిబార్ చేశారు.

ఇదిలా ఉంటే ప్రస్తుతం పూజ అందుబాటులో లేదని, దుబాయ్ పారిపోయిందనీ వార్తలు వస్తున్నాయి.

**"అతిగా ఆశపడే ఆడది.. అతిగా ఆవేశపడే మగవాడు సుఖపడినట్లు చరిత్రలో లేదు" సూపర్ స్టార్ రజినీ కాంత్ చెప్పిన ఈ డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలుసు. నరసింహ అనే సినిమాలో రమ్యకృష్ణ పాత్రకు తగ్గట్టు రాసిన ఈ డైలాగ్.. వివాదాస్పద ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్కు సరిగ్గా సరిపోతుంది. అర్హతకు మించి గొంతెమ్మ కోరికలు కోరితే జీవితం తల్లకిందులు అవుతుందనడానికి ఆమె కథే ఉదాహరణ. విలాసాల కోసం అడ్డదారులు తొక్కే వాళ్లకు ఈమె స్టోరీనే గుణపాఠం.**

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

# అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్




2

## ఎల్మినో ప్రభావం పై సమీక్షా సమావేశంలో గరం గరం

సంగారెడ్డి, జూలై 20 (సిరి న్యూస్): సంగారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు చేపట్టాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులను నిలదీశారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
మంగళవారం
జూలై-21-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 193
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌కు అసలైన వారసులు ఎవరు? అసలు అక్కడ ఏం జరుగుతోంది? ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో కనీసం అడిగే నాథుడే లేకపోవడంతో క్లబ్ పరిపాలనా వ్యవహారాలు తీవ్ర అంతుచిక్కని ప్రశ్నగా మారాయి. ఒకప్పుడు మెదక్ పట్టణంలోని ప్రముఖులు, అధికారులు, క్రీడాకారుల కలయికకు నిలయంగా ఉన్న ఈ క్లబ్, నేడు అక్రమార్కుల గుప్పిట్లో చిక్కుకుని తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గతంలో సుభాష్ ఎన్నుకోబడిన సమయానికి గుల్షన్ క్లబ్‌లో మొత్తం **362** మంది సభ్యులు ఉండేవారు. హోదా రీత్యా మెదక్ ఆర్డీవో ప్రెసిడెంట్‌గా, డీఎస్పీ ఎక్స్‌అఫీషియో వైస్ ప్రెసిడెంట్‌గా ఉండే ఈ క్లబ్‌లో.. జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీలతో పాటు కార్యనిర్వాహక సభ్యులతో కూడిన ఒక నిబంధనావళి కలిగిన అధికారిక పాలకవర్గం ఉండేది. కానీ ఏళ్ల తరబడి సరైన కమిటీ లేకపోవడం, బాడీ లేకపోవడం, కనీసం జనరల్ బాడీ మీటింగ్‌లు కూడా నిర్వహించకపోవడంతో అక్రమార్కులకు గుల్షన్ క్లబ్ ఒక సొంత ఆస్తిగా మారిపోయింది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)



# గుల్షన్ క్లబ్‌కు వారసులు ఎవరు?!

## ఆరు ఏళ్లుగా సాగుతున్న అక్రమాల పర్వం

- అంతుచిక్కని ప్రశ్నగా మారిన గుల్షన్ క్లబ్ పాలకవర్గ వ్యవహారం
- ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో తెలియక అయోమయంలో ప్రాథమిక సభ్యులు
- అవినీతికి ఆద్యం పోసిన సిక్స్ మెన్ కమిటీ ఏకపక్ష నిర్ణయాలు
- ఆరు సంవత్సరాలుగా అద్దెల వసూళ్లు..
- సభ్యత్వాల పేరుతో లక్షల్లో అక్రమ సంపాదన
- ఎట్టకేలకు ఆధిపత్య పోరుకు స్వస్తి చెప్తూ ఎన్నికలకు పునాది

గులన్ క్లబ్ అవినీతిపై రేపటి సంచికలో మరో కథనం

- ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన **42** మంది క్లబ్ సభ్యుల సమరభేరి
- ఎలక్షన్ అడ్వైజరీ కమిటీగా కొండన్ సురేందర్ గౌడ్ బృందం ఏకగ్రీవ ఎంపిక
- బైలాస్ ప్రకారం పారదర్శకంగా ఎన్నికలు జరపాలని ఆర్డీవోకు సభ్యుల వినతిపత్రం

4

# "సిరి" కథనానికి స్పందించిన అధికారులు

- రాయసముద్రం చెరువు కాల్వలపై క్షేత్రస్థాయిలో ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారుల పరిశీలన
- తూము కాల్వ ద్వారా జాతీయ రహదారి కింద యథావిధిగా నీటి ప్రవాహానికి చర్యలు
- కాల్వల ఆక్రమణలు తొలగిస్తామని రెవెన్యూ అధికారుల హామీ
- ఇరిగేషన్ అధికారులతో కలిసి కాల్వలను పునరుద్ధరిస్తామని స్పష్టీకరణ

కాల్వల ఆనవాళ్లను చూపించిన పుష్పానగేష్, ఊరెళ్ల యాదగిరి

పత్తాలేని ఇరిగేషన్ శాఖ అధికారులు

2





సిరి పత్రికలో ప్రచురితమైన "ఉన్న కాలువకు నో కల్వర్టు--- లేని కాలువకు కల్వర్టు.. !" కథనానికి స్పందించి ఆర్అండ్‌బీ, రెవెన్యూ శాఖ అధికారులు సోమవారం రాయసముద్రం చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కల్వర్టుతో పాటు చెరువు అలుగు, తూము కాల్వల పరిస్థితిని పరిశీలించి నీటి ప్రవాహ మార్గాలపై వివరాలు తెలుసుకున్నారు.

- రామచంద్రపురం, జూలై 20 (సిరి న్యూస్)

# అగర్వాల్ కంపెనీపై గళమెత్తిన గ్రామస్తులు

- ఎం.ఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీని తొలగించాలి
- ప్రజాభిప్రాయం సేకరణ గ్రామాల్లోనే నిర్వహించాలని డిమాండ్
- ప్రజాతీర్పే తుది నిర్ణయానికి ఆధారం కావాలి
- కంపెనీ కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం
- కలెక్టర్ గేటు వద్ద 2గ్రామాల ప్రజలు బైఠాయింపు

3



# "సిరి" కథనానికి స్పందించిన అధికారులు



- రాయసముద్రం చెరువు కాల్వలపై క్షేత్రస్థాయిలో ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారుల పరిశీలన
- తూము కాల్వ ద్వారా జాతీయ రహదారి కింద యథావిధిగా నీటి ప్రవాహానికి చర్యలు
- కాల్వల ఆక్రమణలు తొలగిస్తామని రెవెన్యూ అధికారుల హామీ
- ఇరిగేషన్ అధికారులతో కలిసి కాల్వలను పునరుద్ధరిస్తామని స్పష్టీకరణ

**కాల్వల ఆనవాళ్లను చూపించిన పుష్పానగేష్, ఊరెళ్ల యాదగిరి**

**పత్తాలేని ఇరిగేషన్ శాఖ అధికారులు**

**సిరి పత్రికలో ప్రచురితమైన "ఉన్న కాలువకు నో కల్వర్టు... లేని కాలువకు కల్వర్టు..!" కథనానికి స్పందించి ఆర్అండ్‌బీ, రెవెన్యూ శాఖ అధికారులు సోమవారం రాయసముద్రం చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కల్వర్టుతో పాటు చెరువు అలుగు, తూము కాల్వల పరిస్థితిని పరిశీలించి నీటి ప్రవాహ మార్గాలపై వివరాలు తెలుసుకున్నారు.**

**రామచంద్రపురం, జూలై 20 (సిరి న్యూస్)**







పరిశీలన సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ యాదవ్, బీజేపీ నాయకుడు ఊరెళ్ల యాదగిరి అధికారులతో కలిసి కాల్వల వెంట పర్యటించారు. గతంలో ఉన్న అలుగు, తూము కాల్వల ఆనవాళ్లను చూపించి, చెరువు పూర్తిస్థాయిలో నిండినప్పుడు నీటి ప్రవాహం ఏ మార్గంలో సాగేదో వివరించారు. ప్రస్తుతం కాల్వలు యథావిధిగా పునరుద్ధరించకపోతే పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆర్అండ్‌బీ అధికారులు తూము నుంచి వచ్చే కాలువ ద్వారా నీరు యథావిధిగా జాతీయ రహదారి కింద నుంచి ప్రవహించేలా అవసరమైన మార్పులు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహజ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా కల్వర్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి తూము నుంచి వచ్చే కాలువను యథావిధిగా పునరుద్ధరిస్తామని తెలిపారు. కాల్వలపై ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని తొలగించి, సహజ నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. అయితే, చెరువు కాల్వల అసలు స్వరూపం, హద్దులు, నీటి ప్రవాహ మార్గాలపై పూర్తి అవగాహన ఉన్న ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం పరిశీలనకు గైర్హాజరుకావడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. కాల్వల పునరుద్ధరణలో కీలక బాధ్యత వహించాల్సిన శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు రాకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరి న్యూస్ కథనానికి స్పందించి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడాన్ని స్థానికులు స్వాగతించారు. అయితే, అధికారులు ఇచ్చిన హామీలు ఆచరణలోకి రావాలని, తూము కాల్వ పునరుద్ధరణ, కాల్వల ఆక్రమణల తొలగింపు, జాతీయ రహదారి కింద సహజ నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతున్నారు. అలాగే ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి రాయసముద్రం చెరువు కాల్వల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో ఆర్అండ్‌బీ డీఈ సందీప్, ఏఈఈ భాను ప్రకాష్, కన్సల్టెంట్ వాహెద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్, జీపీఓ కుమార్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు







# అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## ఎల్నినో ప్రభావం పై సమీక్షా సమావేశంలో గరం గరం







సంగారెడ్డి, జూలై 20 (సిరి న్యూస్): సంగారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు చేపట్టాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులను నిలదీశారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గానికి మంజూరైన నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే సబ్‌స్టేషన్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ, నాలుగు సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. అలాగే సదాశివపేట పట్టణంలోని 8, 9 వార్డుల పరిధిలోని సిద్ధాపూర్ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అమృత్ పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయని పేర్కొంటూ, పనులను వేగవంతం చేసి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని కోరారు. వేసవి పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.

# అగర్వాల్ కంపెనీపై గళమెత్తిన గ్రామస్తులు

- ఎం. ఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీని వెంటనే తొలగించాలి
- ప్రజాభిప్రాయం సేకరణ గ్రామాల్లోనే నిర్వహించాలని డిమాండ్
- ప్రజాభిప్రాయమే తుది నిర్ణయానికి ఆధారం కావాలి
- కంపెనీ కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం
- కలెక్టర్ గేటు వద్ద రెండు గ్రామాల ప్రజలు బైఠాయింపు





**మెదక్ , జూలై,21(సిరి న్యూస్)** అగర్వాల్ స్టీల్ కంపెనీని వెంటనే తొలగించాలని,ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లోనే జరగాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు.ప్రతాప్‌రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి లు డిమాండ్ చేశారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం, రంగయ్యపల్లి గ్రామాలకు చెందిన సుమారు 400 మంది గ్రామస్థులు సోమవారం మెదక్ కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఎం ఎస్ అగర్వాల్ ప్రైవేట్ లిమిటెడ్ స్టీల్ కంపెనీ విస్తరణను వెంటనే నిలిపివేసి, కంపెనీని గ్రామాల నుంచి తొలగించాలని నినాదిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు భారీగా గ్రామస్తులు తరలివచ్చారు.కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో గ్రామస్థులు అక్కడే బైఠాయించి ధర్నా నిర్వహించారు.కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు.వారం రోజుల్లో జిల్లా కలెక్టర్ స్వయంగా రెండు గ్రామాలకు వచ్చి ప్రజల సమక్షంలో బహిరంగ హియరింగ్ నిర్వహించి, ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే వచ్చే సోమవారం వేలాది మందితో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.





*వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ..* గత 20 ఏళ్లుగా కంపెనీ నుంచి వెలువడుతున్న పొగ, దుమ్ము, శబ్ద కాలుష్యంతో రెండు గ్రామాల ప్రజల జీవనం నరకప్రాయంగా మారిందని ఆరోపించారు. నెలకు లక్ష క్వింటాళ్ల స్టీల్ ఉత్పత్తి కారణంగా కాలుష్యం తీవ్రస్థాయికి చేరిందన్నారు. వర్షం పడితే నల్లటి నీరు కురుస్తోందని, చెరువులు, బోర్లు కలుషితమై తాగునీటికి పనికిరావడం లేదని, ప్రస్తుతం మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఆరేసిన బట్టలు సాయంత్రానికి నల్లగా మారిపోతున్నాయని, మహిళలు చర్మవ్యాధులు, పిల్లలు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని, పంటలు దెబ్బతిని ప్రజలు సంపాదించిన డబ్బంతా ఆస్పత్రులకే ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీని వెంటనే తొలగించాలని, అది సాధ్యం కాకపోతే రెండు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

*మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..* ప్రజల మధ్య జరగాల్సిన హియరింగ్‌ను పోలీసుల మధ్య నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామాలకు వచ్చి పారదర్శకంగా హియరింగ్ నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకుంటే నిరవధిక ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

### 'కాలుష్యంతో బతకలేకపోతున్నాం'

గ్రామస్థులు మాట్లాడుతూ.. ఎం ఎస్ అగర్వాల్ స్టీల్ కంపెనీ వల్ల చెట్ల గౌరారం, రంగయ్యపల్లి గ్రామాల ప్రజల జీవితం నరకప్రాయంగా మారింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కంపెనీ నుంచి వెలువడే నల్లటి పొగతో ఇళ్లు, బట్టలు, చెట్లు దుమ్ముతో కప్పుకుపోతుండగా.. వర్షపు నీటితో చెరువులు, బోర్లు కలుషితమై తాగునీరు, వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయి. ప్రజల ఆరోగ్యం కంటే కంపెనీ ప్రయోజనాలకే అధికారులు పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ స్వయంగా రెండు గ్రామాలకు వచ్చి ప్రతి కుటుంబం అభిప్రాయాన్ని తెలుసుకుని ప్రజల నిర్ణయానికే ప్రాధాన్యం ఇవ్వాలి. కంపెనీని వెంటనే తొలగించి ప్రజలకు న్యాయం చేయాలి. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

## ఆర్ఆర్-30 ఎక్స్‌టెన్షన్ రహదారి జాప్యంపై..

# ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన తేనా..



- పదేళ్లుగా పూర్తికాని రహదారితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ఏడుగురు ప్రాణాలు కోల్పోయినా మారని అధికారుల తీరు
- తేనా అధ్యక్షుడు రమణ ఈశ్వరగారి ఆవేదన

**రామచంద్రపురం, జూలై 20 (సిరి న్యూస్):** గోపన్నపల్లి తండా-కొల్లూరు మధ్య నిర్మాణంలో ఉన్న ఆర్ఆర్-30 ఎక్స్‌టెన్షన్ రహదారి నిర్మాణంలో పదేళ్లుగా కొనసాగుతున్న జాప్యంపై తెల్లాపూర్ నెయిబర్‌హుడ్ అసోసియేషన్ (తేనా) జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించింది. రహదారి నిర్మాణం ఆలస్యం కారణంగా ప్రజల జీవించే హక్కు ఉల్లంఘనకు గురవుతోందని పేర్కొంటూ కమిషన్‌కు అధికారిక ఫిర్యాదు సమర్పించింది. ఈ సందర్భంగా తేనా అధ్యక్షుడు రమణ ఈశ్వరగారి మాట్లాడుతూ, ఆర్ఆర్-30 ఎక్స్‌టెన్షన్ రహదారి నిర్మాణంలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధ్వాన్నమైన రహదారి పరిస్థితులు, భారీ గుంతలు, వీధి దీపాల లేమి, భద్రతా చర్యల కొరత కారణంగా ఇప్పటికే ఏడుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఒక్క ప్రాణం కూడా బలికాకుండా ఎన్‌హెచ్‌ఆర్‌సీ తక్షణమే జోక్యం చేసుకు ని రహదారి పను లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2015లో ప్రభుత్వం ఆమోదించిన 7.7 కిలోమీటర్ల ఈ రహదారి ఇప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తేనా తెలిపింది. అధ్వాన్నమైన రహదారి పరిస్థితులు, వీధి దీపాల లేమి, భద్రతా చర్యలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. గత పదేళ్లుగా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తేనా ఆవేదన వ్యక్తం చేసింది. ఆర్ఆర్-30 ఎక్స్‌టెన్షన్ రహదారిని నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని, నిర్మాణ జాప్యంపై విచారణ చేపట్టాలని, మరిన్ని ప్రమాదాలు జరగకుండా తక్షణ భద్రతా చర్యలు అమలు చేయాలని, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీని కోరింది.










# గుల్షన్ క్లబ్‌కు వారసులు ఎవరు?!

## ఆరు ఏళ్లుగా సాగుతున్న అక్రమాల పర్వం

- అంతుచిక్కని ప్రశ్నగా మారిన గుల్షన్ క్లబ్ పాలకవర్గ వ్యవహారం
- ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో తెలియక అయోమయంలో ప్రాథమిక సభ్యులు
- అవినీతికి ఆద్యం పోసిన సిక్స్ మెన్ కమిటీ ఏకపక్ష నిర్ణయాలు
- ఆరు సంవత్సరాలుగా అద్దెల వసూళ్లు..
- సభ్యత్వాల పేరుతో లక్షల్లో అక్రమ సంపాదన
- ఎట్టకేలకు ఆధిపత్య పోరుకు స్వస్తి చెప్తూ ఎన్నికలకు పునాది
- ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన 42 మంది క్లబ్ సభ్యుల సమరభేరి
- ఎలక్షన్ అడ్వైజరీ కమిటీగా కొండన్ సురేందర్ గౌడ్ బృందం ఏకగ్రీవ ఎంపిక
- బైలాస్ ప్రకారం పారదర్శకంగా ఎన్నికలు జరపాలని ఆర్డీవోకు సభ్యుల వినతిపత్రం

గుల్షన్ క్లబ్ అవినీతిపై రేపటి సంచికలో మరో కథనం

**(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్): మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌కు అసలైన వారసులు ఎవరు? అసలు అక్కడ ఏం జరుగుతోంది? ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో కనీసం అడిగే నాథుడే లేకపోవడంతో క్లబ్ పరిపాలనా వ్యవహారాలు తీవ్ర అంతుచిక్కని ప్రశ్నగా మారాయి. ఒకప్పుడు మెదక్ పట్టణంలోని ప్రముఖులు, అధికారులు, క్రీడాకారుల కలయికకు నిలయంగా ఉన్న ఈ క్లబ్, నేడు అక్రమార్కుల గుప్పిట్లో చిక్కుకుని తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. గతంలో సుభాష్ ఎన్నుకోబడిన సమయానికి గుల్షన్ క్లబ్‌లో మొత్తం 362 మంది సభ్యులు ఉండేవారు. హోదా రీత్యా మెదక్ ఆర్డీవో ప్రెసిడెంట్‌గా, డిఎస్పి ఎక్స్‌అఫీషియో వైస్ ప్రెసిడెంట్‌గా ఉండే ఈ క్లబ్‌లో.. జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీలతో పాటు కార్యనిర్వాహక సభ్యులతో కూడిన ఒక నిబంధనావళి కలిగిన అధికారిక పాలకవర్గం ఉండేది. కానీ ఏళ్ల తరబడి సరైన కమిటీ లేకపోవడం, బాడీ లేకపోవడం, కనీసం జనరల్ బాడీ మీటింగ్‌లు కూడా నిర్వహించకపోవడంతో అక్రమార్కులకు గుల్షన్ క్లబ్ ఒక సొంత ఆస్తిగా మారిపోయింది.**

### నిజనిర్ధారణ కమిటీయే.. అవినీతికి ఆద్యం

గతంలో క్లబ్ ఎలెక్టెడ్ సెక్రటరీగా పనిచేసిన రెవెన్యూ శాఖ సర్వేయర్ మొగులయ్య హయాంలో భారీగా నిధుల దుర్వినియోగం, పాలనాపరమైన అవకతవకలు జరిగాయని వార్తా పత్రికల్లో ప్రముఖంగా కథనాలు వచ్చాయి. దీంతో స్పందించిన అప్పటి ఆర్డీవో సాయిరాం 2021 సంవత్సరంలో అక్కడ జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజాలను వెలికి తీయడానికి ఆరుగురు సభ్యులతో కూడిన 'సిక్స్ మెన్ కమిటీ' నియమించారు. ఆ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం పత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం అప్పటి ఇంచార్జ్ సెక్రటరీతో పాటు గుల్షన్ క్లబ్‌లో జరుగుతున్న పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందించడం. కానీ ఆ నిజనిర్ధారణ కమిటీయే అక్కడ అవినీతికి ఆద్యం పోసింది. నివేదిక ఇవ్వడం దేవుడెరుగు.. అదే అదునుగా భావించిన సిక్స్ మెన్ కమిటీ క్లబ్ అద్దెల వసూళ్ల నుండి మొదలుకుని నూతన సభ్యత్వాల నమోదు వరకు తమ సొంత నిర్ణయాలతో విపరీతంగా రెచ్చిపోయింది.

### లెక్క పత్రం లేని లూటీ.. ఆరేళ్ల అక్రమాలు..

ఈ ఆరుగురు సభ్యుల కమిటీ తామే శాశ్వత పాలకవర్గంగా భావిస్తూ ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరించింది. క్లబ్‌కు సంబంధించిన ఆదాయ మార్గాలు, దుకాణాల అద్దెలు, క్రీడా ప్రాంగణాల రుసుములు, కొత్త సభ్యత్వాల పేరుతో వసూలు చేసిన లక్షలాది రూపాయల నిధులను పక్కదారి పట్టించారని క్లబ్ సభ్యులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఒకవేళ అధికారికంగా ఎన్నికైన బాడీ ఉంటే వార్షిక ఆడిటింగ్ చేయించాల్సి వస్తుందని, ప్రతీ పైసాకు సభ్యులకు లెక్కలు చెప్పాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే ఈ కమిటీ ఎన్నికలు జరగకుండా కుట్ర పన్నిందని విమర్శలు ఉన్నాయి. ఇన్నేళ్లుగా క్లబ్‌కు సరైన కమిటీ లేకపోయినా, అధికారికంగా అధ్యక్ష హోదాలో ఉన్న ఆర్డీవో స్థాయిలో కూడా కనీసం దీనిపై దృష్టి పెట్టకపోవడం, పర్యవేక్షణ లోపించడం అత్యంత శోచనీయమని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎట్టకేలకు నిద్రలేచిన సభ్యులు

ఈ అంతులేని అవినీతికి చరమగీతం పాడుతూ, గుల్షన్ క్లబ్ పునర్వైభవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు పాత సభ్యులంతా నడుం బిగించారు. క్లబ్ బైలాస్ నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, అందులోని చట్టపరమైన వెసులుబాటును ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. నిబంధనల ప్రకారం జనరల్ బాడీ సమావేశం కోసం వరుసగా 3 మీటింగులు ఏర్పాటు చేసిన తర్వాత కూడా నిర్ణీత కోరం రాకపోతే, మొత్తం సభ్యులలో 1/3వ వంతు సభ్యుల హాజరుతోనే చెల్లుబాటు అయ్యేలా ఎన్నికలు జరుపుకునే వెసులుబాటు ఉంది. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీ ఆదివారం రోజున 42 మంది సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. క్లబ్ భవిష్యత్తుపై తీవ్రంగా చర్చించిన అనంతరం, ఈనెల 5వ తేదీ లోగా కమిటీ ఒక స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకుని ఎన్నికలు జరిపేలా కార్యాచరణ రూపొందించారు.

### ఎలక్షన్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

క్లబ్‌లో ఎలాంటి వివాదాలు లేకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు గాను ఒక ఎలక్షన్ అడ్వైజరీ కమిటీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కొండన్ సురేందర్ గౌడ్ నాయకత్వం వహిస్తుండగా.. సభ్యులుగా గోదల కిష్టయ్య, ఆర్.నాగరాజు, సిరిగే ప్రభాకర్, పూసల హనుమంతు, ప్రకాష్, అమీరుద్దీన్ నియమితులయ్యారు. తమ క్లబ్‌ను అవినీతి రహితంగా తీర్చిదిద్దడానికి, తక్షణమే ఐఐవి పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేలా రెవెన్యూ యంత్రాంగం సహకరించాలని కోరుతూ సభ్యులంతా కలిసి ఆర్డీవోకు అధికారికంగా వినతిపత్రం అందజేశారు. ఏళ్ల తరబడి అనాథలా మారిన గుల్షన్ క్లబ్, ఈ నూతన ఎన్నికల ప్రయత్నంతోనైనా మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందో లేదో వేచి చూడాలి.



# ఘనంగా బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సంతోష్ రావు జన్మదిన వేడుకలు!

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో కేక్ కట్ చేసిన యువత

## యువతలో విశేష ప్రజాదరణ

బలమైన ఫాలోయింగ్ కలిగిన నాయకుడిగా గుర్తింపు

పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు

రాబోయే స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్న సంతోష్ రావు



**కొల్చారం, సిరి న్యూస్ :** నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, యూత్ నాయకుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ, యూత్ లో మంచి గుర్తింపు, బలమైన ఫాలోయింగ్ తెచ్చుకున్న సంతోష్ రావు పుట్టినరోజును పురస్కరించుకుని గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు చేపట్టారు. మండల పరిధిలోని సీతారాం తండా గ్రామంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో, రాజు నాయక్ నేతృత్వంలో సంతోష్ రావు జన్మదిన వేడుకలు జరిగాయి. అలాగే తుక్కాపూర్ గ్రామంలో ఉపసర్పంచ్ ఆరే రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యూత్ శ్రేణులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ విభాగం ప్రతినిధులు సంతోష్ రావుకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### జెడ్పీటీసీ రేసులో సంతోష్ రావు..

సదా ప్రజాసేవలో ఉంటూ మండల యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సంతోష్ రావుకు యూత్ లో ఉన్న క్రేజ్ సాధారణమైనది కాదు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందే ఉండే ఆయన, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కొల్చారం మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ జెడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. యువ నాయకుడికి అవకాశం ఇస్తే విజయం సాధించడం ఖాయమని ఆయన మద్దతుదారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





